# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :బుధవారం 16 ఏప్రిల్ 2025

DIGITAL EDITION


## ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దు..

## ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ వార్నింగ్



ప్రజా గొంతుక డెస్క్ పార్టీ లైన్ దాటితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యేలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం.. శంషాబాద్ నోవాటెల్ హోటల్‌లో నిర్వహించిన సీఎల్పీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ..పదవులు ఎవరికి ఇవ్వాలనేది అధిష్టానం చూసుకుంటుంది. మంత్రి పదవి కోరే వాళ్లు మాట్లాడితే వారికే నష్టం. ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దు. అలా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కుంటారు" అంటూ రేవంత్ తేల్చి చెప్పారు. మంత్రివర్గ విస్తరణపై అధిస్ఠానం నిర్ణయమే ఫైనల్. మంత్రివర్గ విస్తరణపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదన్నారు.సీఎల్పీ సమావేశంలో భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, ఎస్సీ కేటగిరైజేషన్‌పై చర్చ జరిగింది. ఈ సమావేశానికి పలువురు ఎమ్మెల్యేల డుమ్మా కొట్టారు. వివేక్, ప్రేమ్‌సాగర్‌రావు, రాజగోపాల్‌రెడ్డి గైర్హాజరయ్యారు. సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి" అని పిలుపునిచ్చారు.'ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని కొన్ని సమస్యలకు మన ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపింది. సన్నబియ్యం పథకం ఒక అద్భుతం.. ఆనాడు రూ.2 కిలో బియ్యంలా ఇప్పుడు సన్నబియ్యం పథకం శాశ్వతంగా గుర్తుండే పథకం. భూ భారతిని రైతులకు చేరవేయాలి. దేశంలోనే ఇందిరమ్మ ఇండ్లు పథకం ఆదర్శంగా నిలిచింది. క్షేత్ర స్థాయిలో నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందాలి. దీన్ని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలి. కులగణన ద్వారా వందేళ్ల సమస్యను శాశ్వతంగా పకడ్బందీగా పరిష్కరించాం. విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బిల్లులు తీసుకొచ్చాం..ఇది మన పారదర్శక పాలనకు నిదర్శనం. జఠిలమైన ఎస్సీ ఉపకులాల వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాం. అందుకే వర్గీకరణ జరిగే వరకు ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలేదు. మనం తీసుకున్న గొప్ప నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉంది.



## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ...

ప్రజా గొంతుక డెస్క్ అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంగతి తెలిసిందే. ఇప్పటికే మొదటి దశలో పలువురు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను కూడా అందజేసిందిరానున్న రోజుల్లో రాష్ట్రంలో అర్హులైన ప్రతీ లబ్ధిదారుడికి కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. అయితే ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారు నిర్మాణ పనులను మొదలుపెట్టారు. ఈ పథకంలో భాగంగా ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు ప్రభుత్వం ఇవ్వనుండగా... తొలి విడతలో బేస్‌మెంట్ లెవల్ పూర్తిచేసుకున్న లబ్దిదారులకు రూ. లక్ష అందజేయనున్నట్టుగా చెప్పిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా పలువురు లబ్దిదారులకు ఫస్ట్ విడత కింద రూ. 1 లక్ష చొప్పున చెక్కులను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అందజేశారు.

## నిరుద్యోగులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త..

ప్రజా గొంతుక డెస్క్ తాను శంకుస్థాపన చేసిన రాజధాని అమరావతి నిర్మాణ పనులపై సీఎం చంద్రబాబు పూర్తి దృష్టి సారించారు. మంత్రివర్గ సమావేశంలోనూ అమరావతి అభివృద్ధిపై కీలకంగా చర్చించారు.మే 2వ తేదీన అమరావతిలో అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ మేరకు ప్రధాని పర్యటనతోపాటు రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలపై మంత్రివర్గ సమావేశం కీలక నిర్ణయాలు తీసుకుంది. అసెంబ్లీ, హైకోర్టు భవన నిర్మాణాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.అమరావతిలోని సచివాలయంలో మంగళవారం మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు, అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో చేపట్టాల్సిన పనులు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలుపై కీలక చర్చ జరిగింది. కొత్త ప్రభుత్వ టీచర్ ఉద్యోగాలతోపాటు ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్, మున్సిపాలిటీ, విశాఖపట్టణంలో చేపట్టాల్సిన పనులపై మంత్రివర్గంలో చర్చించారు.



## పింక్ బుక్ లో రాసుకుంటాం

ప్రజా గొంతుక డెస్క్ ఎంఎల్సి కల్వకుంట్ల కవిత తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రజతోత్సవ సభకు వెళ్లవద్దని కొంతమంది ఫోన్ చేసి బెదిరిస్తున్నట్లు తమకు తెలిసిందని పేర్కొన్నారు.తమను ఎవరెవరు బెదిరిస్తున్నారో వాళ్ళ పేర్లను బరాబర్ పింకు బుక్కులో రాసుకుంటాం అని ఆమె హెచ్చరించారు.కావాలని బీఆర్ఎస్ కార్యకర్తలను బెదిరింపులకు గురి చేస్తున్నారని, అక్రమ కేసులు బనాయించి పోలీస్ స్టేషన్లకు ఈడుస్తున్నారని అలాంటి వాళ్ళను ఉపేక్షించేది లేదని కవిత తేల్చి చెప్పారు. ఇదే సమయంలో కాంగ్రెస్ నాయకుల పైన తీవ్ర వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ కవిత బి ఆర్ ఎస్ పార్టీ నాయకులను వేధించే అధికారులను, నాయకులను ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారుతాము ఎవరికి భయపడబోమని, మీ తాతలు, ముత్తాతలు, జేజమ్మలు ఎవరి దిగొచ్చినా భయపడబోమని కవిత ఘాటైన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని, అదేమని ప్రశ్నించిన ప్రతిపక్ష పార్టీ నేతలను వేధింపులకు గురిచేస్తుందని కవిత అన్నారు. మాట తప్పడం, మడమ తిప్పడం కాంగ్రెస్ నైజం అంటూ కవిత విమర్శలు గుప్పించారు.



## తెలంగాణలో పుష్కరాలు..

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్రంలో పుష్కరాలకు ముహూర్తం ఫిక్స్ అయింది. మే 15 తేదీ 2025 నుంచి తెలంగాణ రాష్ట్రంలో సరస్వతి పుష్కరాలు జరుగనున్నాయి.తరుణంలోనే సరస్వతి పుష్కరాలు వెబ్‌సైట్ లాంఛ్ చేశారు. సరస్వతి పుష్కర్ – 2025 వెబ్ పోర్టల్ , మొబైల్ యాప్ ను తెలంగాణ మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖ ప్రారంభించారు. మే 15వ తేదీ 2025 నుంచి 26 మే 2025 వరకు తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో పుష్కరాలు జరుగనున్నాయి.సరస్వతి పుష్కరాలు అనేవి... ప్రతి 12 సంవత్సరాలకు ఒక సారి జరుగుతాయి. సరస్వతి నదికి సంబంధించిన పవిత్రమైన పండగే ఈ పుష్కరాలు. ఈ పుష్కరాలు సాధారణంగా గృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించినప్పటి నుంచి... దాదాపు 12 రోజుల పాటు జరుపుకుంటారు. అయితే ఈ సంవత్సరం 2025 సరస్వతి పుష్కరాలు... మే 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు కొనసాగుతాయి.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం క్షేత్రంలో ఈ పుష్కరాలు జరగబోతున్నాయి. ఈ సరస్వతి పుష్కరాల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 25 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసింది. ఈ పుష్కరాలకు సంబంధించిన పనులు కూడా చక చకా జరుగుతున్నాయి. ఈ పుష్కరాలకు తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారు. ఇందులో భాగంగానే ఇవాళ వెబ్ సైట్ కూడా లాంచ్ చేశారు.



# ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి...

ప్రజాగొంతుక (పాపన్నపేట ఏప్రిల్15)

ప్రమాదవశాత్తు నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పాపన్నపేట గ్రామ శివారులోని సాలం చెరువులో మంగళవారం చోటుచేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు... మండల పరిధి నర్సింగరావుపల్లి తండాకు చెందిన లూనావత్ గోపాల్ (39) బిక్షాటన చేసుకుంటూ జీవితం గడుపుతున్నాడు. రోజు మాదిరిగానే ఈనెల 12న ఇంట్లో నుండి బయటకు వెళ్లాడు.పాపన్నపేట గ్రామ శివారులోని స్నానం చేసేందుకు సాలం చెరువు వద్దకు వెళ్ళాడు.ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందాడు.మంగళవారం సాలం చెరువు వైపు వెళ్లిన స్థానికులకు చెరువులు మృతదేహం కనిపించింది.పోలీసులకు సమాచారం అందించగా వారు ఘటన స్థలానికి చేరుకొని స్థానికుల సాయంతో మృతదేహాన్ని వెలికి తీశారు.గోపాల్ గా గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించి భార్య సరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఎంపీ నిధులతో బోర్ వెల్స్ వేయించిన స్థానిక నాయకులు



ప్రజా గొంతుక/మల్యాల కేంద్ర మంత్రి బండి సంజయ్ గారి నిధుల తో బలవంత పూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల లో బోర్ వెల్ ప్రారంభం చేసిన జిల్లా బీజేపి ఉపాధ్యక్షులు బింగి వేణు... మాజీ ఎంపీటీసీ సభ్యులు సంగని రవి..కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఎంపీ నిధుల తో మల్యాల మండల పరిధిలోని నాలుగు గ్రామాల్లో బల్వంతపూర్ ,మద్దుట్ల,గొల్లపల్లి,తాటిపల్లి.. గ్రామాల్లో.. నీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో.. బోర్ వెల్ మంజూరు చేశారు.. బోర్ వెల్ బల్వంతపూర్ పాఠశాలలో మరియు గొల్లపల్లి వేయించారు.నిధులు మంజూరు చేయుట కు చొరవ చూపిన, మండల బీజేపి అధ్యక్షులు గాజుల మల్లేశం,, . మరియు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి కవిత,,ఎంఇఓ జయసింహ రావు, ప్రధానోపాధ్యాయులు శ్యాం సుందర్, దొడ్డి హరీశ్, ఎన్నం చంద్ర శేఖర్, మల్లేశం,, పిల్లి రాజశేఖర్. కెల్లేటి రమేష్. నులుగొండ సురేష్. గడ్డం చిన్న మల్లేశం. గడ్డం నడిపి మల్లేశం. గడ్డం నాగరాజ్. బొమ్మన పరమేష్. పాల్గొన్నారు.





# అంగన్వాడి సెంటర్లో పోషణ పక్షం.

. సద్దలోని పల్లి గ్రామంలో. చిరుధాన్యాలు,- అక్షర అభ్యాసము, అన్నప్రాస,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్దలోని పల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్లలో పోషణ పక్షంలో భాగంగానేడుశిశువులకు,బాలింతలకు,గర్భిణీ స్త్రీలకు, ఈ చిరుధాన్యాలు పిల్లలకు పెట్టడం చాలా మంచిది పోషక పదార్థాలు కూడా అని అన్నారు. జీరో నుండి త్రీ ఉన్న పిల్లలు తప్పనిసరి అక్షర అభ్యాసం చేయవలసి ఉంటుందని అన్నారు. ప్రతి శిశువుకి కూడా అన్నప్రాస లో జరిగే ఆహార పదార్థాలు కావచ్చు అలాగే చిరుధాన్యాలు కావచ్చు అన్నప్రాస ద్వారా ప్రతి పిల్లలకు కూడా ఇవన్నీ తప్పనిసరి ప్రతి ఒక తల్లులు పాటించాల్సిందే అని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సువర్ణమ్మ, వెంకటేశ్వ రమ్మ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లన్న, బాలింతలు, గర్భిణీ స్త్రీలు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలాపూర్ దళిత బిడ్డకు దళిత రత్న అవార్డు

కుల్కచర్ల మండల దళిత సంఘం ప్రధాన కార్యదర్శి గుండుమల్ల పెద్ద నర్సిములుకు అంబేద్కర్ 134వ,జయంతి సందర్భంగా దళిత రత్న అవార్డు
కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

అంబేద్కర్,పూలే,సావిత్రి బాయి లాంటి వారి ఆశయ సాధనకై నిరంతరం కృషి చేసే వ్యక్తులు,దళిత,బహుజన, గిరిజన,మైనార్టీ అనే తేడా లేకుండా తనదైన శైలిలో మానవత దృక్పథంతో ముందు నడిచె వ్యక్తి,మండలంలోని యువజన సంఘాలను తమదైనా శైలిలో ప్రోత్సహిస్తున్న వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల దళిత సంఘం ప్రధాన కార్యదర్శి తిరుమలాపూర్ గ్రామానికి చెందిన గుండుమల్ల పెద్ద నర్సిములుకు దళిత రత్న అవార్డు లభించడం అభినదనీయం.చిన్నప్పటి విద్యార్థి దశ నుండి చదువుతోపాటు సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ వెనుకబడిన వర్గాలను చైతన్యం చేస్తూ అంబేద్కర్ యువజన సంఘాల ద్వారా మహనీయుల జీవిత చరిత్రలను పల్లెల్లో అందరికీ తెలియజేస్తూ మహనీయుల స్ఫూర్తితో రాజకీయంలోకి వచ్చి తన ఆత్మగౌరవ పోరాటంతో జీవితాన్ని ఎన్నో దిశలుగా మార్చుకొని ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే యువతకు మార్గదర్శకునిగా ఉండే వ్యక్తికి హైదరాబాద్ రవీంద్ర భారతలో జరిగిన అంబేద్కర్ 134వ,జయంతి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అధికారికంగా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో దళిత రత్న అవార్డును అందుకోవడం గర్వాంగా ఉందని పలువురు దళిత సంఘం నాయకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో సురేందర్,తదితరులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా అంబేద్కర్ జయంతి వేడుకలను కోంరెడ్డిపల్లి గ్రామంలోఘనంగానిర్వహించారు

గండీడ్ ఏప్రిల్ 14
ప్రజా గొంతుక న్యూస్





మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని కొంరెడ్డిపల్లి గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ సర్వీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో. తెలంగాణ సర్వీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహిళా కార్యదర్శి బి జ్యోతి, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాము, గ్రామపంచాయతీ సర్వీస్ వర్కర్స్ మరియు ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు.ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





మధిర మండలంలోని వంగవీడు గ్రామంలో ఐకెపి వారి ఆధ్వర్యంలో ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల కాంగ్రెస్ కమిటీ తో కలిసి చైర్మన్ బండారు నరసింహరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సన్న రకం వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఐలూరి సత్యనారాయణ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు నిడమనూరు వంశీకృష్ణ చిలువేరు బుచ్చిరామయ్య, ఓబుల్ లక్ష్మారెడ్డి ఎర్రుపాలెం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీ భాష ఐకెపి సిబ్బంది దర్శి కస్తూరి దర్శి పాపారావు షేక్ ఆసియా మొదలగు వారు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రని సందర్శించన దిశా కమిటీ మెంబర్జానకి రామ్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ ను వికారాబాద్ జిల్లా దిశా కమిటీ మెంబర్ డాక్టర్ జానకి రామ్ చౌహన్ సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతనంగా వచ్చిన డాక్టర్ కిరణ్ కుమార్ ను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ రెండు మూడు వారాల్లోనే ప్రజలతో మమేకమైన వారి యొక్క వైద్య సేవలను కొనియాఆడారు.ఇలాంటి డాక్టర్ రావడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు.కులకచర్ల మండలానికి గ్రామ ప్రజలు చుట్టుపక్కల గ్రామ ప్రజలు వెనుకబడిన గ్రామాల నుంచి నేరుగా మండలానికి పాము కాటుకు మరియు కుక్క కాటుకు ప్రత్యేకమైన చికిత్స అలాగే గర్భిణులకు కాన్పులు కూడా చేయడంలో గతంలో జిల్లా స్థాయిలో పేరు తెచ్చుకున్న కులకచర్ల ప్రభుత్వ ఆస్పత్రి అన్ని రకాల మందులు కులకచర్ల ప్రై మారీ సెంటర్లో నిత్య సేవలు అందిస్తున్నారు. కావున ఏమైనా సమస్యలు ఉంటే బిజెపి నాయకుల ద్వారా మాతో చెప్పగలరని వారిని అడగడం జరిగింది.డాక్టర్ మాధురి లత డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్ వారి మంచి సేవలకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ టెలికం బోర్డు అడ్వైజర్ నెంబర్ గణపురం వెంకటన్న మండల ఉపాధ్యక్షులు పెరుమళ్ళ వెంకటేష్ గిరిజన మోర్చా అధ్యక్షులు కాట్రావత్ మహేష్ కుమార్ ఓబీసీ మోర్చా చలివేంద్ర మహేష్ అన్నసారం శ్రీశైలం బూత్ అధ్యక్షులు ఆంజనేయులు రాజు కుసాంద్రం,హరికృష్ణ,చందు,గిరిజన మోర్చా పాండు, హరీష్,తదితరులు పాల్గొన్నారు.

# క్యాతనపల్లి రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి ప్రారంభం పట్టణ ప్రజల కు నేటి నుండి రాకపోకలు

ప్రారంభించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. కలెక్టర్ కుమార్ దీపక్
ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)



క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రజల దశాబ్దాల కళ మంగళవారం రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నీ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశి కృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ముఖ్య అతిథులుగా హాజరై బ్రిడ్జిని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎంపీ వంశి కృష్ణ మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రచారంలో భాగంగా ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు బ్రిడ్జి సమస్య ప్రధాన అంశంగా ఉండేదని, ఎమ్మెల్యే గా వివేక్ గెలిచిన సంవత్సర కాలంలో బ్రిడ్జి పనులు పూర్తి చేస్తామని ఇచ్చిన మాటప్రకారం ప్రజల కోరిక నెరవేర్చామని తెలిపారు. కరోనా సమయంలో నిలిచిన అజ్ని ప్యాసింజర్ రైలును పునరుద్ధరించడం జరిగిందని పేర్కొన్నారు. సింగరేణిలో కాక వెంకటస్వామి మొదలు పెట్టిన పెన్షన్ స్కీంను నేడు పది వెలకు పెంచాలని సంబంధిత మంత్రికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, త్వరలోనే పెన్షన్ పెరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే అ్న రైలును రవీంద్రకఖని రైల్వే స్టేషన్ లో నిలుపుదల చేస్తామని పేర్కొన్నారు. అనంతరం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వేంకస్వామి మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచిన మూడు నెలల్లోనే బ్రిడ్జిని ప్రారంభించాలని దృఢంగా ఉన్నప్పట్టికీ గుత్తేదారుడుకి రావల్సిన నిధులు, భూ నిర్వాసితులకు అందాల్సిన నష్ట పరిహారం పూర్తి స్థాయిలో రాకపోవడంతో కొంత ఆలస్యమైందని, వెంటనే వారికి రావల్సిన నిధులు మంజూరు చేయించి పనులను వేగవంతం చేయడం, బ్రిడ్జిని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.ఈ మున్సిపాలిటీలో రోడ్లు, డ్రెయినేజీలు, మంచినీటి సౌకర్యార్థం కొరకు స్పెషల్ డెవలప్మెంట్ నిధులు మంజూరు చేపించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామని తెలిపారు. అలాగే విద్యా, వైద్య రంగానికి పెద్ద పీట వేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో రెండు వంద కోట్ల రూపాయలతో నూతన ఓరవడితో విద్యాలయాన్ని నిర్మిస్తామని తెలియజేశారు. అలాగే సన్నబియ్యం, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, ఐదు వందల రూపాయలకే వంట గ్యాస్ ఇవ్వడంతో పాటు, రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువకులకు నాల్గు లక్షల రూపాయల రుణాలను త్వరలోనే మంజూరు చేస్తానని, ప్రతి నిరుద్యోగి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టిపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, అధికార ప్రతినిధి ఓడ్నాల శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం కళ, వైస్ చైర్మన్ ఎర్రం విద్య సాగర్ రెడ్డి, నాయకులు గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్, యాకూబ్ మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



# నా బోర్డు వారి ఆధ్వర్యంలో వరి కొనుగోలుకేంద్రాన్నిప్రారంభించిన

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య.

( ప్రజా గొంతుక ప్రతినిధి ఉప్పర గోని  లింగస్వామి మునుగోడు :) మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ మండలం జై కేశారం గ్రామంలో నా బోర్డు వారి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వ్యవసాయ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య. ఆయనతోపాటు తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వేణు రెడ్డి రాజు. మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త పబ్బు రాజు గౌడ్. మాజీ జెడ్పిటిసి చిలువేరు ప్రభాకర్. సింగల్ విండో వైస్ చైర్మన్ చిన్నగొని అంజయ్య. మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి. మరియు డైరెక్టర్లు. మండల అధ్యక్షుడు బోయ దేవేందర్. కాసర్ల శ్రీనివాసరెడ్డి. మగదాల రమేష్ గౌడ్. గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కోల్పూర్ సైదులు. ఢిల్లీ శేఖర్ రెడ్డి. మాజీ ఎంపీటీసీ మందుల శ్రీశైలం. మాధవుని శేఖర్. తదితరులు పాల్గొన్నారు,



# సీఎం,ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి కొడుదుటి భాను ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులగా డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్,పార్టీ అధ్యక్షులు బిఎస్.ఆంజనేయులు ముదిరాజ్ పాల్గొన్నారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్టమొద టిసారిగా దళితుల పట్ల ఎస్సీ వర్గీకరణ చట్టం జీవో విడుదల చేసి చరిత్ర సృష్టించారాని కొనియాడారు.అదేవిధంగా రాష్ట్రంలో ధరణి పోర్టల్ కబంధ హస్తాల నుండి రైతులను భూభారతి ద్వారా విముక్తులను చేసినారని అన్నారు.ఈ కార్యక్రమలో కుల్కచర్ల మండల ఎమ్మార్పియస్ నాయకులు భీంభాస్కర్,జిల్లెల చంద్రయ్య,గుండా బాలకృష్ణ,బాబు,పిరంపల్లి శ్రీనివాస్,దళిత నాయకులు,స్థానిక రైతులు,డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి ఉన్నారు.

# లబ్ధిదారులకు సంపన్నులతో సమానంగా సన్నబియ్యాన్ని అందజేస్తుంది

.సహా పంక్తి భోజనం చేసిన... ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి,- జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ కుమార్, గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 (ప్రజా గొంతుక ):



పేదల ఆకలి తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు సంపన్నులతో సమానంగా సన్న బియ్యాన్ని అందజేస్తోందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు.కేటిదొడ్డి మండలం మల్లాపురం గ్రామంలో లబ్దిదారుడు సురేష్ నాయక్ కుటుంబ సభ్యులతో  గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ కుమార్ స్వయంగా సహపంక్తి భోజనం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లబ్ధిదారుడి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అర్హత గల ప్రతి పేదవాడికి ఆరోగ్యకరమైన, రుచికరమైన ఆహారాన్ని అందించడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. తద్వారా రేషన్ కార్డుదారులకు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా సన్న బియ్యం అందుతాయని అన్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుం బాలకు నాణ్యమైన బియ్యం అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని పేర్కొన్నారు.పేద ప్రజలు ఆకలితో బాధపడకుండా పోషకాహారాన్ని పొందాలన్నదే ఈ పథక ప్రధాన ఉద్దేశమని అన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యాన్ని లబ్ధిదారులు వినియోగించుకోవాలన్నారు.సన్నబియ్యం లబ్ధిదారులు మాట్లాడుతూ, తమ ఇంటికి కలెక్టర్, అధికారులు భోజనానికి రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.సన్న బియ్యం పథకం ద్వారా రుచికరమైన భోజనం చేస్తున్నామని అధిక డబ్బులు వెచ్చించి బియ్యాన్ని బయట కొనుగోలు చేయకుండా ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని లబ్ధిదారుడు తెలిపారు. అనంతరం కలెక్టర్,శాసన సభ్యులు గ్రామస్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, గద్వాల మార్కెట్ యార్డు చైర్మన్ నల్ల హనుమంతు తహసీల్దార్ హరికృష్ణ,అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలం ఇవ్వాలి కళ్లెంసురేందర్ రెడ్డి.

(ప్రజా గొంతుక న్యూస్ పోలే మల్లయ్య మర్రిగూడ):



చండూర్ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారందరికీ ఇట్టి స్థలం ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుడు డిమాండ్ చేశారు. మంగళవారం చండూరు మండలంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో అతను మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమకారుల గురించి, గుర్తింపు కార్డులు ఇవ్వాలని అతను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఉద్యమకారులకు వృద్ధాప్యంలో ఆర్థిక భరోసా ఇవ్వాలన్నారు. అదేవిధంగా కేసులు లేనిఉద్యమకారులను కూడా పరిగణంలోకి తీసుకొని వారికి కూడా అన్ని సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ఉద్యమకారులకు 20% వాటాను అమలు చేయాలని కోరారు.



# పార్థివ దేహాలకు పూలమాల వేసి నివాళులర్పించిన...

-గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిబాసు హనుమంతు నాయుడు,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 ప్రజా గొంతుక

గద్వాల నియోజకవర్గం గద్వాల పట్టణంలోని దౌదర్ పల్లి కి చెందిన గంజిబాబు మరియు కేటి దొడ్డి మండలం సోంపురంగ్రామానికి చెందిన మేకల హనుమంతు అనారోగ్యంతో మృతిచెందారు. వెంటనే విషయం తెలుసుకుని ఇరువురి స్వగృహాలకు వెళ్లి, వారి యొక్క భౌతిక కాయాలకు పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరి వెంట,మాజీ ఎంపిటిసి బీచుపల్లి,మాజీ సర్పంచ్ తిక్కన,శ్రీ రాములు,ఆంజనేయులు,కామేష్ మరియు తదితరులు ఉన్నారు.



# మళ్లీపెళ్లి ముహూర్తాలు.

ఇవే తేదీలు,

రేపటి నుంచి జూన్ 8 వరకు పెళ్లి ముహూర్తాలు ఉన్నాయని పురోహితులు తెలిపారు.

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 (ప్రజా గొంతుక ):

ఏప్రిల్ 16, 18, 20, 21, 23, 30
మే 1, 3, 4, 8, 9, 10, 11, 14, 16, 18, 19, 21, 23, 24, 30

జూన్ 2, 4, 5, 6, 7, 8

తేదీల్లో మంచి రోజులున్నాయన్నారు. జూన్ 11 నుంచి జులై 12 వరకు ఆషాఢమాసంలో ముహూర్తాల్లేవని.. మళ్లీ %జీఖూ% 25 నుంచి శ్రావణమాసంలో మంచిరోజులు ఉన్నాయన్నారు. కాగా %ఖూౌ=% 30న అక్షయ తృతీయ సందర్భంగా వేల పెళ్లిళ్లు జరిగే అవకాశం ఉంది.

# భూభారతిపై క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలి

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ప్రతి మండల సదస్సుకు కలెక్టర్లు హాజరుకావాలి.



ఇందిరమ్మ ఇళ్ల జాబితాకు ఇన్‌ఛార్జి మంత్రుల ఆమోదం ఉండాలి.వేసవిలో తాగు నీటి సమస్య రాకుండా ప్రత్యామ్నాయ ప్రణాళికలు ఉండాలి.జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి దిశానిర్దేశం. రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ఎంతో అధ్యయనంతో తీసుకువచ్చిన భూ భారతి చట్టాన్ని క్షేత్ర స్థాయికి సమర్థంగా తీసుకెళ్లాలని జిల్లాల కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి సూచించారు.ఇందుకు ప్రతి మండలంలో సదస్సు నిర్వహించాలని, ప్రతి కలెక్టర్ మండల స్థాయి సదస్సులకు హాజరై అక్కడ రైతులు, ప్రజలు లేవనెత్తే సందేహాలకు వారికి అర్థమయ్యే  భాషలో వివరించి పరిష్కారం చూపాలన్నారు.హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో (ఎంసీహెచ్ఆర్‌డీ) సోమవారం నిర్వహించిన సమావేశంలో భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, వేసవి తాగు నీటి ప్రణాళికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లను తాము ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని,ఈ రెండింటిని క్షేత్ర స్థాయికి తీసుకెళ్లడంలో కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. భూ భారతి చట్టాన్ని కలెక్టర్లు సమగ్రంగా అధ్యయనం చేయాలని సీఎం అన్నారు.గతంలో రెవెన్యూ సమస్యల పరిష్కారాన్ని పట్టించుకోకుండా రైతులను న్యాయస్థానాలకు పంపారని,భూభారతి చట్టంలో రెవెన్యూ యంత్రాగమే ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని, అప్పీల్ ఉన్న విషయాన్ని రైతులు, ప్రజలకు వెల్లడించాలని సీఎం తెలిపారు. భూ భారతి  పైలెట్ ప్రాజెక్టు సదస్సులను  నారాయణపేట జిల్లా మద్దూర్, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాల్లో నిర్వహిస్తారని, ఆయా మండల కేంద్రాల్లో సదస్సులకు కలెక్టర్లు కచ్చితంగా హాజరుకావాలని, ఆయా మండలాల్లో ప్రతి గ్రామంలో రెవెన్యూ సిబ్బందితో సదస్సులు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.ఆయా సదస్సులకు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఇతర మంత్రులు హాజరువుతారని సీఎం తెలిపారు.ప్రతి నియోజకవర్గానికో ప్రత్యేకాధికారి నియామకం.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తెలిపారు.  గ్రామ స్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీలు ఆమోదం పొందిన జాబితాను మండల స్థాయి కమిటీలు పరిశీలించాలని సీఎం సూచించారు.ఆ కమిటీల పరిశీలన అనంతరం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రికి పంపాలని.. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆమోదించాకే ఇళ్ల జాబితా ఖరారవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ వ్యవహారం సక్రమ పర్యవేక్షణకు ప్రతి నియోజకవర్గానికి ప్రత్యేక అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు.ఈ ప్రత్యేకాధికారి ఇందిరమ్మ కమిటీలు, మండల కమిటీలు, కలెక్టర్లు, ఇన్‌ఛార్జి మంత్రి మధ్య సమన్వయకర్తగా ఉంటారని సీఎం తెలిపారు.గతంలో ఉమ్మడి జిల్లాకు నియమించిన సీనియర్ అధికారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై దృష్టి సారించాలని, ఆయా జిల్లాల కలెక్టర్లతో పర్యవేక్షణ చేయాలని  సీఎం సూచించారు.ఇళ్ల మంజూరులో ఏ దశలోనూ ఎవరూ ఎటువంటి ఒత్తిళ్లకు తలొగ్గొద్దని, ఎక్కడైనా అనర్హులకు ఇళ్లు కేటాయిస్తే మండల స్థాయి కమిటీ, ప్రత్యేకాధికారిపై చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లు కేటాయించినందున జనాభా ప్రాతిపదికన, ఆయా గ్రామాలకు ఇళ్ల కేటాయింపు ఉండాలని, ఈ విషయంలో హేతుబద్ధత పాటించాలని సీఎం సూచించారు.నిర్దేశిత సమయం ఆధారంగా ఇళ్ల నిర్మాణాలు సాగించాలని, ఇందుకు కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సీఎం ఆదేశించారు.ఎక్కడా తాగు నీటి సమస్య రావద్దు.వేసవి కాలంలో ఎక్కడా తాగు నీటి సమస్య తలెత్తకుండా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సూచించారు.తాగు నీటి సరఫరా విషయంలో నీటి పారుదల శాఖ, తాగు నీటి సరఫరా శాఖ, విద్యుత్ శాఖ సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి అన్నారు.కలెక్టర్లు సైతం డ్యాష్ బోర్డు ద్వారా ప్రతి గ్రామంలో తాగు నీటి వనరులు, సరఫరాపై పర్యవేక్షణ చేయాలని సూచించారు.ఎక్కడైనా సమస్య తలెత్తితే ఎలా పరిష్కరించాలనే దానిపై ప్రత్యామ్నాయ ప్రణాళిక ఉండాలని సీఎం అన్నారు.పలు గ్రామాలకు తాగు నీటి సరఫరా పైపులైను వ్యవస్థ లేదని, పలు ఇళ్లకు నల్లాలు లేవని..  ఆయా ప్రాంతాల్లోనూ తాగు నీటి సమస్య రాకుండా  చూడాలని సీఎం అన్నారు.కోయ గూడేలు, చెంచు పెంటలు, ఇతర గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ద పెట్టాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు.తాగు నీటి సరఫరా పైపులైన్లు, మోటార్ల మరమ్మతులు, బోర్ల రిపేర్లకు సంబంధించి కలెక్టర్లకు ఇప్పటికే నిధులు కేటాయించామని, అవసరమైతే మరిన్ని నిధులు కేటాయిస్తామని సీఎం తెలిపారు.హైదరాబాద్‌తో పాటు ఇతర కార్పొరేషన్లు, పట్టణ ప్రాంతాల్లో తాగు నీటి సరఫరా మోటార్లు కాలిపోయినప్పుడు, లేదా ఇతర సాంకేతిక సమస్యలు తలెత్తినప్పుడు కలెక్టర్లు వెంటనే సీఎస్‌కు సమాచారం అందజేయాలని, వాటిని యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించే ఏర్పాట్లు చేయాలని సీఎస్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కేశవరావు, షబ్బీర్ అలీ, ఆయా శాఖల ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.


# ముగిసిన 'పది' మూల్యాంకనం

సజావుగా నిర్వహించిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపిన డిఇఓ రమేష్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూలు :-



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం అత్యంత జాగ్రత్తగా ఈనెల 7వ తేదీన ప్రారంభమై మంగళవారంతో ముగిసిందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మూల్యాంకన కేంద్రంలో చీఫ్ ఎగ్జామినర్లుతో డీఈవో రమేష్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూజిల్లాలో మూల్యాంకనం ప్రశాంతంగా ముగిసిందని, ఎలాంటి అవరోధాలు లేకుండా అత్యంత పారదర్శకంగా పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియ నిర్వహించడం జరిగిందని చెప్పారు. 64 మంది చీఫ్ ఎగ్జామినర్లు, 384 మంది సహాయ ఎగ్జామినర్లు,130 మంది స్పెషల్ అసిస్టెంట్స్ విధులకు హాజరై 1,34,503 జవాబు పత్రాలను మూ ల్యాంకనం చేసినట్లు వెల్లడించారు. ఎక్కడా ఎలాంటి అసౌకర్యాలు లేకుండా పూర్తి చేశామని, సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు.ఎన్నికలైనా, ఇంటింటి గణనైనా, పరీక్షలు, మూల్యాంకన అయినా అప్పగించిన ఏ విధులైన ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసే జిల్లా విద్యాశాఖకు మంచి పేరు ప్రతిష్టలను తేవడం చాలా సంతోషకరమని డిఇఓ అన్నారు.ఇక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా గత 9 రోజులుగా మూల్యాంకన విధుల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి డిఇఓ రమేష్ కుమార్ అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. చివరి మూల్యాంకన ప్రక్రియలో పాల్గొన్ని రానున్న విద్యా సంవత్సరంలో పదవి విరమణ పొందనున్న సుధాకర్ రెడ్డి,హనుమంత్ రెడ్డి, డి రాజయ్య లను చీఫ్ ఎగ్జామినర్లును శాలువాతో సత్కరించారు.గత మూడు సంవత్సరాల నుండి లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలను మూల్యాంకన ప్రక్రియకు అప్పగించి సహాయ సహకారాలు అందిస్తున్న పాఠశాల ప్రిన్సిపల్ రాజును డిఇఓ శాలువాతో సత్కరించారు.పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం చివరి రోజున రెగ్యులర్ విద్యార్థులు పరీక్ష పేపర్లు తెలుగు 20482, హిందీ 19180, ఇంగ్లీష్ 11991, లెక్కలు 23406, ఫిజికల్ సైన్స్ 26100, బయోసైన్స్ 14088, సోషల్ 17616, ఒకేషనల్ 1604, తెలుగు రెండోవ సబ్జెక్ట్ 36 పేపర్లు మూల్యాంకనం చేసినట్లు డిఇఒ డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. అత్యంత పకడ్బందీగ మూల్యాంకనం ప్రక్రియ జిల్లాలో సజావుగా సాగిందని డిఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామ్స్ ఎసి రాజశేఖర్ రావు, అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్ కురుమయ్య, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్ మూల్యాంకనం పర్యవేక్షణ అధికారులు లతా, సత్యనారాయణ రెడ్డి,జె. శ్రీనివాస్ రెడ్డి, తిరుపతయ్య నరసింహులు,యంఈఓ భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర్లు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం...

-లబ్ధిదారుల వేరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలి,

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 (ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం లో డిస్ట్రిక్ ఇండస్ట్రియల్ జనరల్ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్ వినతి పత్రం అందజేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులుప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం రుణాల విషయం లో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని మొదట దరఖాస్తు చేసుకున్న వారికి గ్రామ స్థాయి లో సెక్రెటరీ పట్టణంలో వార్డు ఆఫీసర్ ద్వారా జరిగే వేరిఫికేషన్ పూర్తి అవ్వడం లేదని ,ట్రైనింగ్ అయిపోయిన కూడా బ్యాంక్ ఋణాలు విషయంలో ఇబ్బందులు పెడుతూన్నారని కావున ఈ విషయాలు పరిష్కరించాలని కోరారు..ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్ ,పట్టణ ఉపాధ్యక్షుడు డబ్బిలేటి నరసింహ ,మండల అధ్యక్షుడు చెనుగొని పల్లి శ్రీనివాసులు, పార్లమెంట్ కో కన్వీనర్ శ్యామ్ రావ్ల తదితరులు ఉన్నారు..

# వడ్డే కేశన్న పార్థివదేహాన్ని పూలమాలవేసి నివాళులర్పించిన.

ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, గద్వాల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 (ప్రజా గొంతుక ):

గద్వాల నియోజకవర్గం గట్టు మండలం పరిధిలోని లింగా పురం గ్రామానికి చెందిన వడ్డే కేశన్న అనారోగ్యంతో బాధపడుతూ నిన్న సాయంకాలం మృతి చెందారు ఈ విషయం తెలిసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగినది. ఎమ్మెల్యే గారి వెంట , మాజీ ఎంపీపీ విజయ్, మాజీ ఎంపీటీసీ ఆనంద్ గౌడు నాయకులు మహేశ్వర్ రెడ్డి,రామాంజనేయులు, ఆంజనేయులు , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పాలకప్రభుత్వాలుఉపాధికల్పనలో విఫలమయ్యాయి

ఉపాధి లేక యువత చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారు -ఆనగంటి వెంకటేష్, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ॥-గడ్డం వెంకటేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా టాక్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ పై అదేవిధంగా ప్రభుత్వాలు యువతకు ఉపాధి అవకాశాలు నిరుద్యోగాన్ని రూపుమాపాలని ఏడు రోజులపాటు సాగుతున్న డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర రెండవ రోజు మంగళవారం పంతంగి గ్రామంలో ప్రారంభించడం జరిగింది.కార్యక్రమానికి డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూ అధికారంలో ఉన్న ప్రభుత్వాలు డ్రగ్స్ గంజాయిని నివారించడంలో,ఆన్లైన్ బెట్టింగులను రద్దు చేయడంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో చిన్న చూపు చూస్తున్నారు అని అప్పుడప్పుడు నివారణ చర్యలు తప్ప దీర్ఘకాలిక చర్యలు చేపట్టడంలో విఫలమయ్యారని వారు అన్నారు. అనేక మంది యువత ఉపాధి అవకాశాలు లేక ఉద్యోగాలు లేక గ్రామాలలో ఆన్లైన్ బెట్టింగులకు డ్రగ్స్ గంజాయికి అలవాటు పడి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకొని కుటుంబాలకు భారంగా మారుతున్నారని ప్రభుత్వాలు చేయవలసిన పనిని డివైఎఫ్ఐ చేస్తుందని వారు అన్నార.అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా మారుమూల గ్రామాలకు కూడా గంజాయి డ్రగ్స్ పాకిందని దీనిపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టి దీర్ఘకాలిక నివారణ చర్యలు చేపట్టి డ్రగ్స్ గంజాయిని నిర్మూలన కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. డక్స్ గంజాయి నిర్మూలనకు ప్రభుత్వాలు నిరంతర అవగాహన సదస్సులు దీర్ఘకాలిక కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అనేక మంది నిరుద్యోగులు గ్రామాలలో ఉపాధి అవకాశాలు లేక ఉంటున్నారని వారికి ప్రభుత్వాలు ఉపాధి అవకాశాలు కల్పించకపోవడంతో చెడు అలవాటులకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వారు అన్నారు. జిల్లావ్యాప్తంగా ఏడు రోజుల పాటు సాగుతున్న యువ చైతన్య సైకిల్ యాత్రకు మద్దతు తెలుపాలని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కవిడే సురేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు కృష్ణారెడ్డి, జిఎంపిఎస్ జిల్లా నాయకులు కొండే శ్రీశైలం,చింతల సుదర్శన్,చౌటుప్పల మండల అధ్యక్షులు బోదాసు నరేష్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ల శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు, దుబ్బాక జగన్, శానగొండ రాము,ఎండి సోహెల్ ,నత్తి నరేష్, జోకు మహేష్, జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, లక్ష్మీపతి, ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు చింతల మణికంఠ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పెట్ల మొరుసు రహదారిని వెయ్యండి..

సంబంధించిన అధికారులకు టిఆర్ఎస్ నాయకుడు తిమ్మప్ప గౌడ్ కోరారు,

గద్వాల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 (ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా గట్టు మండలం తప్పెట్ల మొరుసు గ్రామ రహదారి అధ్వానంగా మారిన విషయం తెలిసిందే, గుంతల మాయమైన రోడ్డు ఈ రోడ్డు వాహనదారులకు తప్పని ఇక్కట్లు మండలం లోని తప్పెట్లమొరుసు గ్రామానికి వెళ్లే ఆ రహదారి పూర్తి అద్వాన స్థితికి చేరింది బీటి రోడ్డు పై గుంతలు పడడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు ఎదుర్కొని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొన్నది. రోడ్డు నిర్మాణం చేపట్టిన అతి కొద్ది సమయంలోనే రోడ్డు గుంతలపై ఈ దుస్థితికి చేరడం బాధాకరమని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారిపై నిత్యం తప్పెట్లమొరుసు గ్రామ ప్రజల తోపాటు గొర్లఖాన్దొడ్డి, ఆరగిద్ద, గట్టు గద్వాల, తాటికుంట మీదగా వందలకొద్ది వాహనాలు ప్రయాణిస్తుంటాయి. రోడ్డు గుంతల మయం కావడంతో ప్రయా ణికులకు నరకయాతన తప్పడం లేదు. నిత్యం గుంతలమైన రహదారిపై ప్రమాదాలు చోటుచేసుకుని ప్రయాణికులు గాయాలపై ఆసుపత్రుల్లో చేరుతున్నారు. కొంతమంది రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన కూడా ఉన్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం పట్ల గ్రామాల ప్రజలు ప్రయాణికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుపై పడ్డ గుంతలను మరమతులు చేసి ప్రయాణికులను రక్షితమైన ప్రయాణానికి ఈ రోడ్డు వేయాలని ఆ గ్రామాల ప్రజలు కోరారు.



# వరి ధాన్యం కొనేదెప్పుడు.... ఆందోళనలో అన్నదాత

కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి...గాజుల మల్లేశం

ప్రజా గొంతుక/మల్యాల




వరి కోతలు ప్రారంభం అయి ఇరవై రోజులు గడుస్తున్న రైతులు దాన్యాన్ని కేంద్రాలలో కుప్పలు తెప్పలుగా పోశారని అయినా ప్రభుత్వం ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభిచక పోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం,అధికారులు వెంటనే స్పందించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చెయ్యాలని బిజెపి మండల అధ్యక్షులు గాజుల మల్లేశం డిమాండ్ చేశారు.మండలంలో సగానికి పైగా వరి కోతలు పూర్తి అయ్యాయని కానీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల మిల్లర్లు ఆసరాగా చేసుకొని రైతులు ఆరుగాలం పండించిన పంటను 1800 నుండి 2000 లోపు తక్కువధరకు కొనుగోలు చేసి రైతులను నిండా ముంచుతున్నారని అన్నారు.ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంటలు పాక్షికంగా దెబ్బ తిన్నాయని మల్లి అకాల వర్షాలు సంభవిస్తే ఆరబోసిన ధాన్యం కూడా తడిసె ప్రమాదముందని దానివల్ల రైతులు మరింత నష్టపోయే అవకాశం ఉందన్నారు.ప్రభుత్వం, అధికారులు స్పందించి వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని కోరారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

గండీడ్ ఏప్రిల్ 15 ప్రజా గొంతుక న్యూస్

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంలోని పెద్ద వార్వాల్. బల్సార్ గొండ. గ్రామాలలో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి. పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో. గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, పీసీసీ మెంబర్ నరసింహారావు, గండీడ్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ శ్రీనివాసరెడ్డి, మానిటరింగ్ ఆఫీసర్ వీర భద్రయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ బాలస్వామి, పిఎసిఎస్ సీఈవో ఆశన్న, ఏఈఓ గౌతమి, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు



# .ఉపాధి హామీలకు అవగాహన కార్యక్రమం...

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15( ప్రజా గొంతుక ):



గద్వాల జిల్లా మల్దకల్ మండలం మంగంపేట గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో మంగంపేట గ్రామ ఉపాధి హామీలకు అవగాహన కార్యక్రమం లో అవగాహన కల్పిస్తూ.. గ్రామంలో ఉపాధి కూలీలకు సున్నా మైనస్ 18 సంవత్సరాలు పైబడిన వారిని మాత్రమే పనికి రావాలని మరియు బాల్యవివాహాలు చేయకూడదని అలాగే వేసవికాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని చైల్డ్ వెల్ఫేర్ ప్రతినిధి ప్రకాష్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ ప్రతినిధి ప్రకాష్ మరియు మంగంపేట గ్రామపంచాయతీ కార్యదర్శి గోపీనాయక్ ఉపాధి మేటీలు మరియు ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్ న్యూ లైఫ్ ఫార్మసీని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుప్రశాంత్ రెడ్డి

ప్రజాగొంతుకపాపన్నపేట ఏప్రిల్ 15






మండల కేంద్రమైన పాపన్నపేట చౌరస్తాలో డిఎస్ న్యూలైఫ్ ఫార్మసీని ప్రారంభించడం జరిగింది, కావున వినియోగదారులు హోల్సేల్ అండ్ రిటైల్ మా వద్ద అన్ని మందులు సరసమైన ధరలకు లభించును ఈ కార్యక్రమంలో పాపన్నపేట మాజీ కో ఆప్షన్ సభ్యులు గౌస్ పాషా , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శెట్టి శ్రీకాంత్ అప్ప, నాయకులు లింగంపేట నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు, ప్రొపెటర్ ధారసింగ్

# మేకల హనుమంతు పార్థివదేహాన్ని పూలమాలవేసి నివాళులర్పించిన...


గద్వాల ఎమ్మెల్యే మండ్ల కృష్ణమోహన్ రెడ్డి,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 (ప్రజా గొంతుక):



గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండలం పరిధిలోని సోంపురం గ్రామానికి చెందిన మేకల హనుమంతు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు ఈ విషయం తెలిసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగినది. ఎమ్మెల్యే గారి వెంట మాజీ ఎంపీపీ విజయ్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మాజీ సర్పంచ్ తిక్కన, నాయకులు రమేష్ నాయుడు, ఉరుకుంద యుగంధర్ గౌడ్, ఖాజా, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులుగా డాక్టర్ అల్లిబిల్లి మహేందర్ నియామకం.

ఉప్పల్ నియోజకవర్గం 15 ఏప్రిల్ 2025


JATHIYA MALA MAHANADU
TELANGANA
Regd. No. 1482/06
#29-157, New Vidyanagar Colony, Neredmet, Secunderabad.
e-mail : pillisudhakar67gmail.com, Cell : 9959689494.
ADDAMKI DAYAKAR
Founder & Jathiya President
PILLI SUDHAKAR
State President
జై భీమ్!
Ref. No.
Date 14-04-2015



ఉప్పల్ నియోజకవర్గంలోని చిలుక నగర్ డివిజన్ నందు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులుగా ,చిలకనగర్ డివిజన్ మాల మహానాడు సంఘం అధ్యక్షులు గా ,మెడికల్ రంగంలో సేవగాను, గతంలో డాక్టరేట్ అందుకోగా ఈరోజు తన సేవను గుర్తించి జాతీయ మాల మహానాడు అల్లిబిల్లీమహేందర్ కు జాతీయ మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులుగా నియమిస్తూ జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నరసింహారావు ల చేతుల మీదుగా నియామక పత్రం అందించడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ అల్లిబిల్లి మహేందర్ మాట్లాడుతూ అంబేద్కర్ ,పూలే , ఆశయాలతో ముందుకెళ్తానని అన్నారు. పిల్లి సుధాకర్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కొంగరి రామచంద్రం, జోరుక సుదర్శన్, అల్లూరి తామస్ ,రాజు, దామోదర్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సంఘం సీనియర్ సభ్యులు షెడ్యూల్ కులాల సేవా సంఘం అధ్యక్షులు కొండ్ర రాములు పడిగం రాంనర్సయ్య దేవుళ్ళ పురుషోత్తం ,పొడిసెట్టి కృష్ణ ఆంజనేయులు ,సుందర్ , రావుల శ్రీనివాస్, రవి ,మంచినీళ్ల శ్రీనివాస్ ,కనకరాజు, అనిల్ ,హరీష్, శ్రీనివాస్ రావు అభినందనలు తెలుపుతూ ముందు ముందు మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని అన్నారు



# రిసెప్షన్ వేడుకకు హాజరైన...

–గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 (ప్రజా గొంతుక):

గద్వాల్ జిల్లా గద్వాల పట్టణంలోని కేఎస్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించిశుభాకాంక్షలు తెలిపారు.వీరివెంట,గంజిపేటరాజు,శ్రీరాములు,రామకృష్ణ,తిమ్మప్ప గౌడ్,మధుసూదన్ గౌడ్, సత్యం,వీరేష్గౌడ్,నరసింహులు,చిన్న,కామేష్ తదితరులు ఉన్నారు.



# శ్రీ విశ్వాసు నామ సంవత్సరంలో పెళ్లి ముహూర్తాలు

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ప్రతి ఒక్కరి జీవితంలో పెళ్లి చాలా ముఖ్యమైనది. వివాహ బంధంతో ఒకటైన ఇద్దరు వ్యక్తులు చివరి వరకు జంటగా జీవనం సాగిస్తారు.పెళ్లితో రెండు కుటుంబాల మధ్య బంధం ఏర్పడుతుంది. జీవిత పయనంలో రెండు కుటుంబాలు కలిసి ఆనందంగా గడుపుతుంటారు. పెళ్లి అంటేనే ఇద్దరు వ్యక్తులు, రెండు కుటుంబాలకు సంబంధించి ముఖ్యమైన అంశం కాబట్టి హిందూ మతంలో చాలా ప్రాధాన్యతనిస్తారు.అందుకే పెళ్లి చేయాలంటే.. పెద్దలు మంచి రోజులు ఎప్పుడున్నాయో అని వేచి చూస్తారు. పెళ్లి చేసే ముందు ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటూ.. జ్యోతిష్యులను కలిసి మంచి ముహూర్తాలు తెలుసుకుంటారు. ఈ క్రమంలో గ్రహాలు, నక్షత్రాలు అనుకూలంగా ఉన్నాయా? లేదా? అని ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటారు. ఈ తరుణంలో పెళ్లిళ్ల కోసం ఎదురు చూస్తున్న వారికి శుభవార్త అందింది. ఈ వేసవి కాలంలో శుభకార్యాల ఘడియలు వచ్చేశాయి. ఈ ఏడాది మంచి ముహుర్తాల వివరాలు ఇక్కడ తెలుసుకుందాం. జూన్ 8 వరకు పెళ్లి ముహూర్తాలు ఉన్నాయని పురోహితులు తెలిపారు.ఏప్రిల్ 16, 18, 20, 21, 23, 30,మే 1,3, 4, 8, 9, 10, 11, 14, 16, 18, 19, 21, 23, 24, 30జూన్ 2, 4, 5, 6, 7, 8 తేదీల్లో మంచి రోజులు ఉన్నాయన్నారు.ఇక పోతే.. జూన్ 11 నుంచి జూలై 12 వరకు ఆషాఢమాసంలో ముహూర్తాలు లేవని.. మళ్లీ జూలై 25 నుంచి శ్రావణమాసంలో మంచి రోజులు ఉన్నాయన్నారు. కాగా ఈ నెల(ఏప్రిల్) 30వ తేదీన అక్షయ తృతీయ సందర్భంగా వేల పెళ్లిళ్లు జరిగే అవకాశం ఉందని పురోహితులు అంచనా వేస్తున్నారు.ఇక ఏప్రిల్, మే, జూన్ నెలల్లో మంచి ముహూర్తాలు అధికంగా ఉండటంతో తెలుగింట వివాహ వేడుకలకు సిద్ధం అవుతున్నారు.

# ఘనంగా తెలంగాణ మాజీ స్పోర్ట్స్ అథారిటీ (సాట్స్) చైర్మన్...

–ఆంజనేయ గౌడ్ జన్మదిన వేడుకలు,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 (ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా మల్దకల్ మండల ప్రభుత్వ ఆసుపత్రిలో మల్దకల్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మధుసూదన్ గౌడ్, వీరేష్ గౌడ్, ఆధ్వర్యంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ తెలంగాణ తొలి బీసీ కమిషన్ సభ్యులు డాక్టర్ ఆంజనేయ గౌడ్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు రామకృష్ణ ముదిరాజ్, తిరుమల్, పుణ్యమూర్తి, మాల రాజు, రామకృష్ణ వీరేష్, సత్యం నాయుడు, అనిల్,తిమ్మప్ప గౌడ్, మోహన్ గౌడ్ రామకృష్ణ, శంకర్ గౌడ్లు తదితరులు పాల్గొన్నారు.







# ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు విద్యాసంస్థలు, కట్ట లింగస్వామి డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి,

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య):

చండూరు మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా రెండు పూటల బడులు నిర్వహిస్తున్నాయని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి ఆరోపించారు. మార్చి 15వ ,తారీకు నుంచి ఏప్రిల్ 23 వరకు ప్రభుత్వ వేసవికాలం కారణంగా ఒంటి పూట బడులు నిర్వహించాలని నిబంధన ఉన్నటువంటి ఆ యొక్క ప్రభుత్వ నిబంధనను తుంగలో తొక్కి అధికారుల అండదండలతోటి మండల కేంద్రంలో ఉన్నటువంటి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ,గీతా విద్యాలయం, గాంధీ విద్యాసంస్థలు, సన్ షైన్ విద్యాసంస్థలు ముక్కుమ్మడిగా తమకు ఎవరు అడ్డు లేనట్లుగా రెండు పూటలా బడులను ఏ దేచ్ఛముగా నిర్వహిస్తూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎలా నడుపుతున్నారని ఎవరైనా ప్రశ్నిస్తే ఏం చేసుకుంటారో చేసుకోకండి అని జిల్లా విద్యాధికారులే మా చేతిలో ఉన్నారని బహిరంగంగా హెచ్చరిస్తున్నారని ఆయన తెలియజేశారు. స్థానిక విద్యాసంస్థల యాజమాన్యాల చేతుల్లో విద్యా అధికారులు పనిచేస్తున్నారని విద్యార్థుల యొక్క భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోకుండా నడి ఎండలో సైతం రేకుల కింద కూర్చోబెట్టి పరీక్షల పేరుతో బలవంతంగా విద్యార్థుల మీద యజమాన్యాలు రుద్దుతుంటే అధికారులు మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్నారని ఆరోపించారు .యజమాన్యాలు ఫీజుల పేరుతోటి విద్యార్థులను సైతం ఎండలో నిల్చోబెట్టి తల్లిదండ్రులకు ఫొటోస్ పెట్టడం చాలా దుర్మార్గమైనటువంటి చర్య అని అన్నారు. అంతేకాకుండా ర్యాంకుల పేరుతోటి యజమాన్యాల స్వలాభం కోసం పిల్లలను మానసిక ఒత్తిళ్లకు విద్యార్థులు సెకండ్ తరగతుల్లోనే కనుచూపు తగ్గిపోయి అనేకమంది కంటిచూపు సమస్యతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బే వ్యాపారంగా యజమాన్యాలు విద్యాసంస్థలు నిర్వహిస్తున్నాయని ఏమాత్రం కూడా విద్యార్థుల యొక్క యజమాన్యాల వ్యవహరిస్తుంటే స్థానిక మండల ,జిల్లా అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తూ ఉండటం సరైనటువంటి పద్ధతి కాదని గుర్తు చేశారు. ఇప్పటికైనా ఆ ప్రైవేటు విద్యాసంస్థల మీద అధికారులు స్పందించి రెండు పూటలా బడులు ఎలానిర్వహిస్తున్నారని విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో అధికారుల కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బొడ్డుపల్లి నరేష్ ,గణేష్ ,శివ ,రాజు ఆంజనేయులు పాల్గొన్నారు.

# మదర్ థెరిసా సేవాసదరానికి 25 కేజీల బియ్యం వితరణ

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర మండలం వంగవీడు గ్రామ వాస్తవ్యులు ఐలూరి వెంకటేశ్వర రెడ్డి పద్మావతి దంపతుల కుమారుడు యూ కె లో ఉంటున్న ఐలూరి విజయ భాస్కర్ రెడ్డి సౌమ్య కుమార్తెలు ఐలూరి సాత్విక ఐలూరి మయూక ఆర్థిక సహకారంతో 25 కేజీల బియ్యమును నిత్యవసర సరుకులు వితరణ చేసినారు. సాత్విక మయూక మీరు మీ కుటుంబ సభ్యులు అందరూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉంటూ మీరు చేస్తున్న ప్రతి వర్క్ లోను మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటూ మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగ పిల్లల తరఫున దేవుని ప్రార్థిస్తున్నాము ఈ నిత్యవసర సరుకులు వితరణ కార్యక్రమంలో ఐలూరి వెంకటేశ్వర రెడ్డి స్నేహితుడు బండి వెంకటేశ్వరరావు మరియు మధిర వాసవి హోమ్ నీడ్స్ అధినేత చల్ల సత్యనారాయణ పాల్గొన్నారు. ఐలూరు భాస్కర్ రెడ్డి సౌమ్య సాత్విక మయూక మదర్ థెరిస్సా సేవాసదనము మనసుకు దివ్యంగా పిల్లలకు నిత్యము అవసరమయ్యే నిత్యవసర సరుకులను 25 కేజీల బియ్యమును వితరణ ఇచ్చినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు.







# వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించిన రామ్ అక్షరేష్

అభినందించిన పలువురు ప్రముఖులు

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల, (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని హైటెక్ సిటీ కాలనికి చెందిన నామిని రమేష్,మౌనికల కుమారుడు రామ్ అక్షరేష్ 8 నిమిషాల్లో 300 వాస్తవాలను పఠించడంఇది ధృవీకరించడం ద్వారా గుర్తింపు పొందారు. తెలుగు సంవత్సరాలు, నెలలు, తిథులు, రాష్ట్ర రాజధానులు, జాతీయ చిహ్నాలు, గ్రహాలు, ఆవిష్కరణలు, చారిత్రక కట్టడాలు మరియు మరెన్నో సహా 300 వాస్తవాలను 8 నిమిషాల్లో పఠించడం ద్వారా అసాధారణ రికార్డు సృష్టించారు. ఈ అద్భుతమైన విజయం అంతర్జాతీయ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి చోటు సాధించింది. ఈ కార్యక్రమానికి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ భారతదేశ ప్రతినిధి బింగి నరేంద్ర గౌడ్, తెలంగాణ కోఆర్డినేటర్స్ డా,, వేణు కుమార్, కే రవి కుమార్ ల చేతుల మీదుగా అవార్డ్ ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు రామ్ అక్షరేష్ ని అభినందించారు



# జీవో 81 ప్రకారం వీఆర్ఏ వారసులకు వెంటనే ఇవ్వాలి.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):

వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ

జీవో నెంబర్ 81 ప్రకారం 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ కుటుంబాల వారసులకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని వీఆర్ఏల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ, వీఆర్ఏ జేఏసి రాష్ట్ర నాయకులు కె నగేష్ కుమార్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ కలెక్టరేట్ ఏవో మోతిలాల్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా వీఆర్ఏ వ్యవస్థను రద్దుచేసి వివిధ ప్రభుత్వ శాఖల్లో పే స్కేల్ ఇస్తూ గత ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చిందని అప్పట్లోనే 61 సంవత్సరాలు పూర్తయిన వీఆర్ఏల కుటుంబాల వారసులకు ఉద్యోగాలు ఇవ్వడానికి జీవో నెంబర్ 81 తీసుకువచ్చారని ఇంతవరకు జీవోను అమలు చేయకుండా వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. వీఆర్ఏలంతా దళిత గిరిజన పేద వర్గాలని తరతరాలుగా ఈ వ్యవస్థలో ఉన్నారని అన్నారు. అనేకమంది పీజీలు డిగ్రీలు పూర్తి చేసి ఇప్పటికే రెవెన్యూ శాఖలో పనిచేస్తున్నారని అన్నారు. వీఆర్ఏలు తమ పే స్కేల్ కోసం పోరాడుతున్నప్పుడు అప్పటి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న ఉన్న రేవంత్ రెడ్డి తమ పోరాటానికి మద్దతు తెలిపి తమ న్యాయమైన సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 16 నెలలు అయింది. వీఆర్ఏల సమస్యలు పరిష్కారానికి ఒక కమిటీని వేసిన ప్రభుత్వం 13 నెలలు గడిచిన అతిగతి లేదని విమర్శించారు. 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల కుటుంబాల వారసులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని ప్రభుత్వం వెంటనే వీరి ఉద్యోగాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో రెవెన్యూ మంత్రి భూ భారతి తెచ్చిన అనంతరం వీరిని పర్మినెంట్ చేస్తామని అన్నారని వెంటనే మాట నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుధాకర్, వెంకన్న, మట్టయ్య, రామకృష్ణ, సుధాకర్, మట్టయ్య, మహబూబ్ అలీ, అంజి తదితరులు పాల్గొన్నారు.

# తోమాలపల్లి లో కుక్కల బెరద

ప్రజా గొంతుక పెబ్బేరు :

పెబ్బేరు మండలం తోమాలపల్లి వీధుల్లో కుక్కలు గుంపులు గుంపులుగా విహరిస్తూ భయంకరంగా అరుస్తూ వీధుల్లో పరుగులు తీస్తూ ఎవ్వరిని పడితే వారిని కరవడం చేస్తున్నాయి. కుక్కలను పట్టుకపోవాలని తోమాలపల్లి ప్రజలు కోరుతున్నారు.






# ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం కార్యక్రమం ప్రతిష్టాత్మకం

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్

ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి మంద అశోక్

మండల పరిధిలోని రాయన్నపేట గ్రామంలో చింతకాయల నారాయణ,ఆంధ్రావాణి దంపతుల ఇంటిలో భోజనం చేసిన మండల అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న దేశంలో మొట్టమొదట రాష్ట్రం తెలంగాణ, సీఎం రేవంత్ రెడ్డి గారు,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గార్ల కృషితో తెలంగాణలో నిరుపేదల ఇండ్లలో వెలుగు చూడాలని ఉద్దేశంతో సన్న బియ్యం పథకం ప్రారంభించారని తెలిపిన నాయకులు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదల కోసం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చిన నాయకులూ ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు,పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,పుచ్చకాయల వీరభద్రం,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఒక్క శేఖర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి,మాజీ జెడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు,మధిర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చేబ్రోలు రమా,మండల నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచులు భూక్య సైదా నాయక్,ములకారపు రవి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మారుపల్లి ప్రేమ్ కుమార్,జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు బద్రు ,మధిర సీఐ డి.మధు,బోనకల్ తాహాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో రూరావత్ రమాదేవి,ఎస్ ఐ కే మధుబాబు,ఆర్ ఐ జై మైతిలి,జిల్లా మహిళా కాంగ్రెస్ సెక్రటరీ చిర్రా ఆదిలక్ష్మి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.బి

# జిల్లాఅర్చక సంఘం నూతన అధ్యక్షులుగా పురాణం కిరణ్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అర్చక ఆత్మీయ సంఘ 2025 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా పురాణం కిరణ్ కుమార్ శర్మ ఎన్నిక అయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మ వారి చేత ప్రమాణం స్వీకారం చేయించారు. ఉపాధ్యక్షులు భార్గవాచార్యులు ప్రమాణ స్వీకారం చేసిన జిల్లా కార్యవర్గ సభ్యుల కు నియమాక పత్రాలను అందజేసి అనంతరం జిల్లా ధూప దీప నైవేద్యనూతన పంచాంగ ఆవిష్కరణ దేవాలయ అర్చక గుర్తింపు కార్డులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోశాధికారి ప్రసాద శాస్త్రి. జిల్లా కార్యవర్గ సభ్యులు సుమన్ శర్మ సంతోష్ కుమార్ శర్మ. సురేష్ శర్మ. దుమ్మగూడెం చర్ల మండలాలు నుంచి ప్రచార కార్యదర్శి రాఘవ శర్మ పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

గండీడ్ ఏప్రిల్ 15 ప్రజా గొంతుక న్యూస్



మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలంలోని షేక్ పల్లి చౌదర్పల్లి మంగంపేట్. గ్రామాలలో మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే ఎమ్ నారాయణ. వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో. మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె ఎం నారాయణ, మాజీ ఎంపీపీ శాంతి రంగ్య నాయక్, సునీత, ఓ బి సి అధ్యక్షుడు ముకుందం, మాజీ సర్పంచ్ ఫాల్గుణ, పిఏ సిఎస్ డైరెక్టర్ దశరథ్ గౌడ్, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు



# అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు రేషన్ కార్డులు మంజూరు చేయాలి......కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

పాలడుగు ప్రభావతి జిల్లా ప్రధాన కార్యదర్శి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)నల్లగొండ జిల్లా: ఏప్రిల్:15

గత ఆరు సంవత్సరాలుగా నిరుపేదలకు వితంతు, వికలాంగుల, ఒంటరి స్త్రీలకు పెన్షన్ ఇవ్వడం లేదని దరఖాస్తు చేసుకున్నప్పటికీ రేషన్ కార్డులు మంజూరు చేయడం లేదని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఐద్వా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ప్రజలకిచ్చిన వాగ్దానాలు అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఇన్సూరెన్స్ సౌకర్యం లేకపోవడం వలన సభ్యురాలు మరణించినట్లయితే ఆ భారం గ్రూప్ సభ్యులపైనే పడుతుందని అర్ధాంతరంగా గ్రూపులు నిలిచిపోతున్నాయి అని తెలియజేశారు. ప్రభుత్వం మే ప్రతి మహిళకు ఇన్సూరెన్స్ కట్టాలని తెలిపారు. అర్హులైన పేదలు గత కొన్ని సంవత్సరాలుగా దరఖాస్తులు చేసుకున్నప్పటికీ రేషన్ కార్డులు మంజూరు చేయడం లేదని కనీసం చేర్పులు మార్పులకు కూడా అవకాశం లేదని అన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు సన్న బియ్యం అందాలంటే రేషన్ కార్డులు తప్పనిసరి అని దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వము ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇల్లు, ప్రతి మహిళకు 2500 ఉపాధి హామీ కూలీలకు 12 వేల రూపాయలు ఇస్తామన్న హామీ బుట్టల బుట్ట దాఖలు అయిందని విమర్శించారు. ప్రతి మహిళను లక్షాధికారిన చేస్తామన్న వాగ్దానం అమలు చేయాలని వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని కొరరు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలిబోయిన వరలక్ష్మి,రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, జిట్టా సరోజ, నిమ్మలా పద్మ, జిల్లా ఆఫీస్ బేరర్స్ భూతం అరుణ కుమారి తుమ్మలా పద్మ ఎస్ కే సుల్తానా, ఊర్మిళ, అరుణ ఇందిరా శశికల వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్,చిన్నంబావి ప్రతినిధి, ఏప్రిల్ 15:%-




%మండలంలోని వెలగొండ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మండల ఎంపిడిఓ రమణ రావు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల తీవ్రలోప పోషణ పిల్లల ఎదుగుదల గురించి అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా శారీరక ఎదుగుదల లేకపోతే ఆ ప్రభావం మానసిక ఎదుగుదల మీద ప్రభావం చూపిస్తుందనీ కావున సరైన పోషకాలు గల ఆహారం స్థానికంగా అందుబాటులో ఉన్న మంచి విటమిన్లు కలిగిన ఆహారం తీసుకోవాలని తెలియజేశారు. అనంతరం అన్నప్రాసన,అక్షరాభ్యాసం చేయడం జరిగింది. ఈ కార్యక్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆసియా, పంచాయతీ సెక్రటరీ విఘ్నేష్, అన్వాడి టీచర్లు, గర్భవతులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై వారి ధాన్యం ఆరబోత.

వాహనదారులకు తప్పని తిప్పలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 15:



మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని పలు గ్రామాలలో వారి ధ్యానం కోసి ప్రధాన రహదారులపై ఆరబెడుతున్న రైతన్నలు, రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు ప్రతి ఏట తరచూ ప్రమాదాలకు గురై ప్రాణాలను కోల్పోవడం జరుగుతుంది. కావున సంబంధిత అధికారులు తక్షణమే రోడ్లపై వారి ధాన్యం ఆరబెట్టకుండా రైతన్నలకు దిశా నిర్దేశం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని వాహనదారులు సమాధిలో అధికారులను కోరడం జరుగుతుంది.



# 27న జరిగే మహాసభను చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి దద్దరిల్లాలి

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఏప్రిల్ 15 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం లోని పత్తిపాక, హుస్సేన్ పల్లి, అప్పయ్యపల్లి, నేరేడుపల్లి, నూర్జాన్ పల్లి, కాట్రపల్లి ,ప్రగతి సింగారం గ్రామాలలో ఏప్రిల్ 27న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి ముఖ్య కార్యకర్తల సమావేశాలను గ్రామాలలో విస్తృత స్థాయిలో దిశా నిర్దేశం కార్యకర్తలకు సూచిస్తూ ప్రతి ఒక్కరూ సభకు హాజరయ్యే విధంగా సమయపాలన పాటించాలని కార్యకర్తలకు సూచించారు ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధును పూర్తిస్థాయిలో ఇవ్వలేనీ ప్రభుత్వం మరే పథకాన్ని తూతూ మంత్రంగా జపించడం జరుగుతుంది తప్ప ఇంతవరకు ఏ ఒక పథకం పూర్తి స్థాయిలో అమలు కాలేదు అని తెలియజేశారు అధికారుల పనితీరు అంధకారంతో పోయింది ప్రతి ఒక్కరూ దీనిని గమనిస్తున్నారని ఏదైనా పథకాలు వస్తే టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త అయితే వద్దు కాంగ్రెస్ కార్యకర్తకి ముద్దు అనే విధంగా పథకాలు అమలు చేయడం జరుగుతుంది మేము అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ కార్యకర్త బిజెపి కార్యకర్త అని చూడకుండా ప్రతి ఒక్కరికి పథకాలు అమలు అయ్యే విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేసిందన్నారు త్వరలోనే ఆర్డిఏ ద్వారా ప్రభుత్వాన్ని అడగను ఎంతమందికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఎవరికి ఎన్ని ఇచ్చారు ప్రజలను ఎలా మోసం చేస్తున్నారు 27న జరిగే బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభను చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి దద్దరిల్లాలి అని ప్రతి కార్యకర్త ప్రతి గ్రామం నుంచి ఏప్రిల్ 27 వ తారీఖున సమయానికి సభ స్థలానికి చేరుకొని సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచులు పోతు రమణారెడ్డి, గంట శ్యాంసుందర్ రెడ్డి వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ సభను విజయవంతం చేయండి

టీఆర్ఎస్ నేతలతో సబితా ఇంద్రారెడ్డి: చలో వరంగల్ విజయవంతం చేయాలని పిలుపుబి ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్‌లో టీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఏప్రిల్ 27న వరంగల్‌లో జరగబోయే భారీ బహిరంగ సభ "చలో వరంగల్"ను ఘనవిజయంగా నిర్వహించాలనీ, ప్రతీ కార్యకర్త తన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో పార్టీపై నమ్మకాన్ని మరింత పెంపొందించేలా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె స్పష్టం చేశారు. నియోజకవర్గం మొత్తం నుండి కార్యకర్తలు భారీగా తరలివచ్చేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలియజేశారు. ప్రతి కార్యకర్త పార్టీ విజయానికి బలమైన కండగా నిలవాలని, వరంగల్ సభ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా టీఆర్ఎస్ శక్తిని ప్రతిపాదించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ గండిడ్ మండల విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం లో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

గండీడ్ ఏప్రిల్ 15 ప్రజా గొంతుక న్యూస్



మహబూబ్ నగర్ జిల్లా గండిడ్ మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి 27వ తేదీన వరంగల్ ఎల్కతుర్తి లో నిర్వహిస్తున్న రజతోత్సవ సభ సందర్భంగా ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని బీఆర్ఎస్ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన పరిగి మాజీ ఎమ్మెల్యే గౌరవ శ్రీ కొప్పుల మహేష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో. మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి. గండీడ్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెంట్యా నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, రాజయ్య, రామచంద్రారెడ్డి, కర్ణాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, బోడి వెంకటయ్య, రమేష్ రెడ్డి, జోగు కృష్ణ గౌడ్, మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# దళితులపై కొనసాగుతున్న వివక్షకు వ్యతిరేకంగా ప్రతిఘటన పోరాటాలు నిర్వహిద్దాం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)నాగార్జున సాగర్ నియోజక వర్గం: ఏప్రిల్:15

నల్లగొండ జిల్లాలో అనేక గ్రామాలలో వివక్షత రూపాలు కొనసాగుతున్నాయని తిరుమలగిరి సాగర్ మండలంలోని నెల్లికల్ గ్రామంలో దర్గా దగ్గరికి దళితులు వెళ్లి స్వేచ్ఛగా పాల్గొనే పరిస్థితి లేదని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున ఆరోపించారు. నెల్లికల్లు గ్రామంలో దళితుల తో ప్రత్యేకంగా సమావేశం నిరహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ అన్ని కులాలు దర్గా లోపలి ప్రవేశించిన దళితులు మాత్రం గోడ దాటే పరిస్థితి లేదని తెలిపారు. తరతరాలుగా వస్తున్న మూఢనమ్మకాలు మతం కులం పేరా దళితులను హింసిస్తున్నారని అదే విధంగా నేడు వివక్షత రూపాలు ఇంకా ప్రదర్శింపబడుతున్నాయని తెలియజేశారు. పోలీసులు రెవిన్యూ అధికారులు ప్రతినెల పౌర హక్కుల దినం జరపాలని ఉన్నప్పటికీ ఎక్కడ జరపడం లేదని తెలియజేశారు. ప్రభుత్వం యొక్క చట్టాలు శిక్షలు న్యాయం అన్యాయం అనే అంశాలు కొందరు అర్థం చేసుకునే పరిస్థితిలో లేరని అటువైపు ప్రభుత్వ యంత్రాంగం ప్రయత్నించే పరిస్థితులు కూడా లేవని అన్నారు. అందుకే గ్రామాలలో నేటికీ కులం పేర దూషిస్తున్నారని అత్యంత దారుణంగా హింసిస్తున్నారని తెలిపారు. గ్రామాలలో జరుగుతున్న కుల వివక్షకు వ్యతిరేకంగా ఏప్రిల్ మాసం అంతా ప్రతిఘటన పోరాటాలు నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు. స్థానిక ఎస్సై ఎమ్మార్వో ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో పౌర హక్కుల దినం జరిపి ప్రజలను చైతన్యవంతం చేసి అంటరానితనం కుల వివక్ష వ్యతిరేకంగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను జిల్లా కమిటీ సభ్యులు దొంతాల నాగార్జున దోరేపల్లి మల్లయ్య దుబ్బ రాంబాబు, దండం కాశయ్య, దుబ్బ రమేష్, కనకరాజు వెంకన్న, నిరసన మెట్ల సైదులు, నమ రాంబాబు, బంధువుల కాశయ్య మొగులయ్య, మురళి, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# బైక్‌దొంగలముఠా అరెస్ట్

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు



మండలంలో వరస బైకుల దొంగతనంతో పాటు దేవాలయం ఉండిని పగలగొట్టి నగదు దోచుకున్న కొప్పోలు గ్రామానికి చెందిన నలుగురు దొంగలు మామిడి వెంకటేష్ కొట్ర సాయి మరో ఇద్దరి మైనర్లను మంగళవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు గుర్రంపోడు ఎస్ఐ పసుపులేటి మధు తెలిపారు మంగళవారం పోలీస్ స్టేషన్లో నిందితులను హాజరు పరిచి వివరాలు వెల్లడించారు ఈనెల 14న ఆరగుడం గ్రామంలో తిరుమలనాథ స్వామి దేవాలయంలో కుళ్ళి పగలగొట్టి గుర్తుతెలియని దొంగలు నగదును దొంగలించుకొని పోయినట్లు మారం రామ్ రెడ్డి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు ఈ మేరకు నేరస్థుల కొరకు గాలింపు జరుపుతుండగా ఆమలూరు బస్ స్టేజి వద్ద నలుగురు వ్యక్తులు మూడు నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై అనుమానస్పదంగా వేగంగా వెళుతుండగా పట్టుకొని విచారించగా వారు తమ నేరాలను అంగీకరించారని తెలిపారు కొప్పోలు ఆరెగూడెం గ్రామ శివార్లో నిలిపి ఉంచిన లక్ష 53 వేల విలువైన మూడు బైకులను హుండీ నుంచి దొంగలించిన 3000 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు జలసాల అలవాటు పడి మద్యానికి బానిసై సులభంగా డబ్బు సంపాదించాలని దొంగతనాలు చేస్తున్నట్లు అంగీకరించారు నిందితులను రిమాండ్ కు పంపినట్లు తెలిపారు దొంగతనాలను ఛేదించిన ఎస్ఐ మధు కానిస్టేబుల్ కావలి నరసింహ నాగరాజు సత్యనారాయణ సైదులు లను ఏఎస్పి మౌనిక కొండమల్లేపల్లి సిఐ రాజు అభినందించారు

# ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లొ వేమిరెడ్డి స్రవంతి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈరోజు వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికీ కేక్ కటింగ్ పండ్లు స్వీట్లు మహొూన్నతమైన అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన స్రవంతి కి ప్రత్యేక ధన్యవాదాలు స్రవంతి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదంలో భర్త మృతి భార్యకు గాయాలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 15 :



మెదక్ జిల్లా శివంపేట మండలం దొంతి గ్రామ సమీపంలోని గల బ్రిడ్జ్ వద్ద 161 ఏఏ జాతీయ రహదారిపై శంకర్ రెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవెల్లి గ్రామానికి చెందిన సీతారాం వెంకటేష్ 40 సంవత్సరాలు, భార్య సుమలత సూపర్ ఆస్పత్రిలో బంధువులను పరామర్శించడానికి బైక్ పై వెళుతున్నాగా ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును కొట్టినాడు. ఈ ప్రమాదంలో ఏం కర్రీస్ తీవ్రతగా గాయపడి ఎక్కడకక్కడ మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న స్థానిక శివంపేట పోలీసులు విచారణ చేపట్టారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 15 ఏప్రిల్ 2025.



చెన్నారావుపేట మండలం, పాపయ్యపేట గ్రామానికి చెందిన లింగాల రాములమ్మ గారు మరణించగా వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కంచ ప్రభాకర్. సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, మాజీ వార్డ్ మెంబర్ మేడి సంతోష్, మాజీ వార్డ్ మెంబర్ కన్నం వెంకన్న, మండల రవి, మాజీ ఉపసర్పంచ్ మేడి వెంకటేశ్వర్లు, డాక్టర్ కత్తి స్వామి , కుండె భద్రయ్య, కన్నం కుమార్,అన్న కమలయ్య మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# నర్సరీలనుతనిఖీ చేసిన ఎంపిడిఓ

ప్రజా గొంతుక న్యూస్, చిన్నంబావి ప్రతినిధి, ఏప్రిల్ 15:%–

%చిన్నంబావి మండలంలోని వెలగొండ, బెక్కెం గ్రామంలలో ఎంపిడిఓ నర్సరీలను సందర్శించడం జరిగినది. ముఖ్యంగా నర్సరీలలో 100% జర్మి నేషన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు ఖాళీగా ఉన్న ప్యాకెట్ల యందు ప్రైమరీ బెడ్లో ఉన్న మొక్కలను నాటించాలని లేదా త్వరగా మొలకెత్తి విత్తనాలను ప్యాకెట్లలో వేయాలని సూచించడం జరిగినది. ఎండ తీవ్రత ఎక్కువ అవుతున్న కారణంగా ప్రతిరోజు ఉదయాన్నే అన్ని మొక్కలు తడిచే విధంగా నీటిని అందించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రమణ రావు, పంచాయతీ కార్యదర్శి గోపాల్ రెడ్డి, పాల్గొనడం జరిగినది.

# సన్నబియ్యం–సహపంక్తి భోజనం

కందుకూరులో బీసీ నేత ఇంట్లో కెఎల్ఆర్ విందు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. రేషన్ దుకాణం ద్వారా సన్నబియ్యం పొందిన బీసీ నాయకులు ఎడ్ల మహేందర్ ముదిరాజ్, రాములు ముదిరాజ్ ఇంట్లో మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... ధనికుడు తినే అన్నం... పేదోడు సైతం కడుపు నిండా తినాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్నబియ్యం పథకాన్ని తెచ్చారని కొనియాడారు. సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేసేలా కాంగ్రెస్ నేతలు కృషి చేయాలని లక్ష్మారెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో కందుకూరు మండల నాయకులు సహా అన్ని విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలను ప్రతీ ఇంటికీ చేర్చుతాం: కె.ఎల్.ఆర్

ఎస్సీ వర్గీకరణ చేసి అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ దే.- జైబాపు-జైభీమ్ అంటూ గడపగడపకు ప్రచారం చేసిన కాంగ్రెస్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా కందుకూరులో... పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.ఇవాళ కందుకూరు మండల కేంద్రంలో జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి కరపత్రాలు పంచి ప్రజలకు అవగాహన కల్పించారు కేఎల్ఆర్.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, రూ.500 గ్యాస్ సిలెండర్ సహా కొత్తగా రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు.గత ప్రభుత్వంలో 10ఏళ్లు రేషన్ కార్డులు, ఇళ్ల కోసం ఎదురు చూశారని లక్ష్మారెడ్డి గుర్తు చేశారు.భారత రాజ్యాంగం ప్రకారమే రిజర్వేషన్లు వచ్చి సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులుగా బడుగు, బలహీన వర్గాల వారు ఎన్నిక అవుతున్నారని కిచ్చెన్న హర్షం వ్యక్తం చేశారు.రాజ్యాంగ విలువలను ప్రజలకు తెలియజేయాలని... మనువాద సిద్ధాంతాన్ని అమలు చేసేందుకు కేంద్ర సర్కార్ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని కేఎల్ఆర్ పిలుపునిచ్చారు.సమసమాజ నిర్మాణం జరిగినప్పుడే బీద, ధనిక, కుల, మత, వర్గ వివక్ష తేడా పోతుందన్నారు. కులగణనన చేసి బీసీలకు 42శాతం, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత చేసి సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ సామాజిక న్యాయం చేసిందన్నారు కిచ్చెన్నబాపుజీ, అంబేద్కర్, రాజ్యాంగం గురించి అందరికీ తెలియజేయాలని కాంగ్రెస్ శ్రేణులకు లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సహా అన్ని విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

ప్రజా గొంతుక/రాజేంద్ర నగర్



రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు. నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, సమగ్ర అభివృద్ధి సాధించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా, మంగళవారం ఆయన ఎహ్ఎండబ్ల్యూ ఆధ్వర్యంలో కొత్వల్గుడా వద్ద నిర్మించనున్న రెండు ముఖ్యమైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా రూ.82.16 కోట్ల వ్యయంతో హిమాయత్ సాగర్ మరియు ఉస్మాన్ సాగర్ వద్ద 20 ఎంఎల్ డి సామర్థ్యం గల స్టఫ్ సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్,రూ.21.86 కోట్లతో 6 ఎంఎల్ డి సామర్థ్యం గల మరో ఏస్టీపి నిర్మాణంఈ కార్యక్రమంలో మాట్లాడిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, "ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు, తాగు నీటి వసతులు, వీధి లైట్లు వంటి మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది" అని తెలిపారు.ప్రాజెక్టుల నిర్మాణంలో కాంట్రాక్టర్లు అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ప్రజల నిధులు కాపాడుతూ సమయానుగుణంగా పనులు పూర్తి చేయాలని ఆయన సూచించారు. రాజేంద్రనగర్ను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, అందుకోసం ప్రతి ఒక్కరు సహకరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ మాజీ చెర్ పర్సన్ కోలన్ సుష్మా మహేందర్ రెడ్డి, నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆర్ గణేష్ గుప్తా, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, కౌన్సిలర్స్ మేకల వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ది:-15.04.2025 మల్లెలమడుగు-అశ్వాపురం...!!

"శామకూరి వారి ప్రధానం వేడుక" కు హాజరైన మండల కాంగ్రెస్ నాయకులు.

ప్రజా గొంతుక ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,

అశ్వాపురం మండలం, మల్లెలమడుగు పరిధిలోని సదురు గ్రామ వాస్తవ్యులు శామకూరి లక్ష్మయ్య-నాగమణి దంపతుల ఏకైక పుత్రిక చి??ల??సౌ?? సంజన వివాహ ప్రధానం వేడుకకు హాజరై,వధువుని ఆశీర్వదించి ఆత్మీయ శుభాకాంక్షలు అందజేసిన అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ ఓరుగంటి బిక్షమయ్య గారు మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ బట్టా విజయ్ గాంధీ గారు...!!ఈ ప్రధానం వేడుకలో...మండల పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు,%ాజ.ా.దీజ% మైనారిటీ మండల కమిటీల అధ్యక్షుళ్లు యువజన కాంగ్రెస్ శ్రేణులు యడమకంటిసుధాకర్ రెడ్డి, హరీష్ యాదవ్,సంతోష్పార్టీ సోషల్ మీడియా సభ్యులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు...!!

# నల్లగొండ జిల్లాలో ఉన్న ఖమ్మం శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యాసంస్థలను హాలియాకు రాకుండా పోరాడుతాం

ఆకారపు నరేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు (ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)నల్లగొండ జిల్లా: ఏప్రిల్:15




హాలియా. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ హాలియ డివిజన్ కమిటీ సమావేశం స్థానిక సుందరయ్య భవనంలో నిర్వహించడం జరిగింది అనంతరం ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఖమ్మం శ్రీ చైతన్య విద్యాసంస్థలలో ఏసీబీ దాడులు నిర్వహించాలని అన్నారు. హాలియాలో ఖమ్మం శ్రీ చైతన్య బ్రాంచ్లు పెట్టాలని ఇప్పటికే డి ఈ ఓ కార్యాలయంలో ఫైలు వేయడం జరిగిందని కార్పొరేట్ శ్రీ చైతన్య పేరు ముసుగులు నల్లగొండ జిల్లాలో ఖమ్మం శ్రీ చైతన్య విద్యా సంస్థలు 9 బ్రాంచీలు ఉన్నాయని ఈ తొమ్మిది బ్రాంచ్లలో విద్యార్థులు తల్లిదండ్రుల దగ్గర నుంచి లక్షాలదిరూపాయల ఫీజులు ముక్కు పిండి వసూలు చేస్తూ స్పార్క్ బ్యాచ్, టెక్నో ,ఒలంపియాడ్ రకరకాల పేర్లతో బ్రాంచీలు బ్రాంచ్లు ఓపెన్ చేస్తూ విద్యార్థుల రక్తాన్ని తాగుతూ కొత్తగా హాలియా పట్టణ కేంద్రంలో శ్రీ చైతన్య విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలని డీఈఓ కార్యాలయంలో ఫైలు దాఖలు చేయడం జరిగిందని తక్షణం ఆ ఫైల్ను జిల్లా విద్యాశాఖ అధికారులు రిజెక్టు చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం శ్రీ చైతన్య విద్యాసంస్థలలో విద్యార్థులకు మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు రకరకాల పేర్లతో ర్యాంకు గురు యాప్, ఐపీఎల్, ఐఐటిఐ, స్పార్క్ బ్యాచ్, అనే పేర్లతో విద్యను వ్యాపారంగా మార్చిన శ్రీ చైతన్య విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ డిమాండ్ చేయడం జరుగుతుంది. జిల్లాలో ఉన్న శ్రీ చైతన్య విద్యాసంస్థలు ప్రైవేట్ అద్దె భవనాలలో నడుపుతూ విద్యార్థులకు చాలీచాలని వసతి గదులతో మరియు విద్యార్థులకు కావాల్సిన కనీస సౌకర్యాలు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించకుండా కేవలం ఫీజులు ర్యాంకులు కోసమే తాపత్రయపడుతూ విద్యార్థుల తల్లిదండ్రుల జీవితాలతో చెలగాటమాడుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను నల్లగొండ జిల్లా నుంచి పారద్రోలాలన్నారు శ్రీ చైతన్య విద్యా సంస్థలలో కార్పొరేట్ ముసుగులో విద్యార్థులను మోసం చేస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలపై ఏసీబీ దాడులు నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఖమ్మం శ్రీ చైతన్య విద్యాసంస్థలలో ఫీజులు ఫుల్ ర్యాంకులు చదువు నీళ్లు, కేవలం చదివే విద్యార్థులను మాత్రమే పట్టించుకోని చదువుని విద్యార్థుల దగ్గర లక్షల రూపాయలు వసూలు చేయడం దుర్మార్గం అన్నారుభారత విద్యార్థి పేడరేషన్ ఎస్ ఎఫ్ ఐ,నల్లగొండ జిల్లా కమిటీ ఖమ్మం శ్రీ చైతన్య విద్యాసంస్థలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి కార్పొరేట్ ముసుగులో విద్యార్థుల తల్లిదండ్రులను మిమ్మలను మోసం చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థి తల్లిదండ్రులకు విజ్ఞప్తి ఖమ్మం శ్రీ చైతన్య విద్యాసంస్థలలో మీ పిల్లలను చేర్పించకండి వారి ప్రాణాలు తీయకండి అంటూ తమరికి విద్యార్థులు తల్లిదండ్రులకి చేతులు జోడించి నమస్కరిస్తున్నాం. భవిష్యత్తులో నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఖమ్మం శ్రీ చైతన్య విద్యాసంస్థలపై బలమైన విద్యార్థి సమరశీల పోరాటాలకు ఎస్ఎఫ్ఐ సిద్ధంగా ఉందని ఎస్ఎఫ్ఐ చేస్తే పోరాటంలో విద్యావంతులు మేధావులు ప్రజాసంఘ బాధ్యతలు కలిసి రావాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్ కోరే రమేష్ చందు సాయి వర్షిత్ రాకేష్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

# అమ్మ నాన్న అనాధ ఆశ్రమానికి విచ్చేసిన బాబు మోహన్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌతుప్పల్ మండలం కెంద్రములొ మంగళవారం రోజున అమ్మ నాన్న అనాధ ఆశ్రమానికి విచ్చేసిన సుప్రసిద్ధ సినీ ప్రముఖులు మాజీ మంత్రివర్యులు బాబు మోహన్ సందర్శించడం జరిగింది.మొదట శివాలయం లో ఘనంగా పూజలు నిర్వహించి ఆ తరువాత నూతనంగా నిర్మిస్తున్నటువంటి శివాలయానికి ఇటుక అందజేసి ఆనాధలు ఉన్నటువంటి భవనానికి చేరుకొని అనాధల పలకరింపు చేసి వారిని చూసి చలించిపోయి ఇలా తను కూడా సేవలు ముందు ముందు ఇంకా చేస్తానని చెప్తూ ఆశ్రమం యొక్క పరిసరాలు అన్నీ విక్షించి వారికీ చాలా నచ్చి ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు శంకర్ ని అభినందించారు.తర్వాత పునర్జన్మ కార్యక్రమం లో భాగంగా ఒక అనాధ కి పూర్తి గా పునర్జన్మ తన చేతుల మీదగా జరిపించారు.తాను ఇలాంటి సేవ చేసే భాగ్యం కల్గినందుకు పూర్వజన్మ సుకృతంగా భవిస్తున్నాను అని తెలియజేసారు.అనంతరం ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు శంకర్ వారికీ దన్యవాదాలు తెలియజేసారు.

# జై బాపు, జై భీమ్,జై సంవిధాన్

గాంధీ చూపిన అహింస మార్గంలో... టిపిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ అల్మస్ గూడ కమాన్ నుండి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశపు స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణంలో చేసిన విశేష కృషి మరియు మన రాజ్యాంగం అందించిన సమానత్వం న్యాయం వంటి విలువలను గౌరవించేందుకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా మహాత్మా గాంధీ శాంతి సందేశం అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం మరియు మన రాజ్యాంగంలోని విలువలను ప్రజలకు చేరవేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్యంగా భావించాలన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కొన్ని శక్తులు మన రాజ్యాంగాన్ని స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నాయని అలాంటి పరిస్థితుల్లో మనందరం ఐక్యంగా నిలిచి ఈ ఉద్యమంలో పాలుపంచుకొని రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలన్నారు. ఈ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని మన రాజ్యాంగాన్ని మన విలువలను రక్షించేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరముందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను ఆచరిద్దాం..

రెయిన్బో యూత్ ఆధ్వర్యంలో.. అంబేద్కర్ జయంతి వేడుకలు ముఖ్యఅతిథిగా విచ్చేసిన బండరాజు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):




రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం కొలను గూడా గ్రామంలో... రెయిన్బో యూత్ ఆధ్వర్యంలో... జయంతి వేడుకలు.....డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని. ఇవాళ అంబేద్కర్ 136వ జయంతి సందర్భంగా కొలనుగూడ గ్రామ పెద్ద బండ రాజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు .ఈ సందర్భంగా ఆధర్ల వెంకటేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం వల్లే బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్ ఫలాలు అందుతున్నాయని కొనియాడారు. రెయిన్బో యూత్ కి తెలియజేయునది నేటి యువతనే రేపటికి మార్గదర్శం రెయిన్బో యూత్ వచ్చే సంవత్సరం కల్లా కొలను గూడ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని నిలుపుతామని శబదం చేస్తున్న కొలను గూడ రెయిన్బో యూత్ ఆ మహానీయుడు రాసిన సంవిధాన్ వల్ల దేశంలో స్వేచ్ఛ, సమానం, సౌభ్రాతృత్వం వెల్లు విరుస్తున్నాయని గుర్తు చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరి మదిలో గుర్తుండిపోయేలా చేసిన అంబేద్కర్ కి జోహార్లు. ఈ కార్యక్రమం లో గణేష్ మాజీ సర్పంచ్,.వెంకటేష్ బండ మహేందర్, పోతురాజు మహేందర్ గౌడ్, .జంగయ్య .నర్సింహ . వీరేష్ కుమార్, శ్రీను,రాములు, మాదాపురం మాజీ సర్పంచ్ సాయిలు,శ్రీను, డాక్టర్ మహేష్, సహదేవ్, కిరణ్ ప్రతాప్, నర్సింహ, సురేష్, పిచ్చి మహేష్, శేఖర్, కృష్ణ, ప్రవీణ్.రెయిన్బో యువత అదర్ల దాసు, మహేందర్, రమేష్, గిరి, ప్రేమ్, ప్రశాంత్, శ్రీకాంత్, సురేష్, వినోద్,తారున్, మధు, ప్రవీణ్,బన్నీ,శంకర్, వేణు, విక్రమ్, అరవింద్, మధు, శ్రావన్, సాయి, టింకు, రాకేశ్, సంపత్, మణి, నిఖిల్,చరణ్,వరుణ్, హరికాంత్, ప్రేమ్, రామ్, ఈ కార్యక్రమం విజయవంతం కావడం వల్ల రెయిన్బో యూత్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం వచ్చింది.

# 50 తునికాకుల కట్టకు 5రూపాయలు ధర చెల్లించాలి

తునికాకు సేకరణ పనులు వెంటనే ప్రారంభించాలి కల్లాల పనులకు అదనంగా 25 శాతం పెంచి ఇవ్వాలి

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్ ప్రజా గొంతుక ఏప్రిల్ 15 అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి




ములకలపల్లి:జిల్లాలో అటవీ ప్రాంతాల అంతటా తునికాకు సేకరణకు చర్యలు వెంటనే ప్రభుత్వం చేపట్టాలని,50 తునికాకుల కట్టకు ఐదు రూపాయలు ధర చెల్లించాలని,గత పెండింగ్లో ఉన్న బోనస్ లను వెంటనే కార్మికులకు ఇవ్వాలని,తుని కాకు కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని,కల్లాల్లో మంచినీరు, వైద్య సౌకర్యం కల్పించాలని,కల్లాల్లో జరిగే ఇతర పనులకు గతం మీద 25 శాతం అదనంగా రేట్లు పెంచి ఇవ్వాలని,ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి,ఉపాధికి బీడీ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని,దానికి అనుబంధంగా గోదాములు నిర్మించాలని డిమాండ్ చేస్తూ,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ములకలపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కార్యాలయ అధికారికి అందించడం జరిగింది.ఈ సందర్భంగా మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూప భాస్కర్,అఖిలభారత ఐక్య రైతు సంఘ జిల్లా కార్యదర్శి కల్లూరు కిషోర్,అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘ డివిజన్ కార్యదర్శి పొతుగంటి లక్ష్మణ్ మాట్లాడుతూ.సంవత్సరం వేసవి కాలంలో రాష్ట్రంలో జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో ఏ పని దొరకని వేసవి సమయంలో తునికాకు సేకరణ పనులను చేపట్టడం ద్వారా ఆదివాసీలు ఇతర పేదలు ఆరు లక్షల మందికి ఉపాధిని కల్పించడానికి మంచి అవకాశం ఉన్నదని తునికాకు ఏజెన్సీ ప్రాంతంలో సహజమైన అటవీ ఆదాయ వనరు దీనికోసం ప్రభుత్వానికి ప్రత్యేకంగా పెట్టుబడి అవసరం ఉండదు ఇలాంటి సహజమైన ఆర్థిక వనరైనటువంటి తునికాకుని ప్రభుత్వం తునికాకు యూనిట్లను వేలం పాటల ద్వారా గాని ప్రభుత్వం నిర్వహించడం ద్వారా గాని మోడెం నరికించే పనులు సకాలంలో చేపడితే ఉత్పత్తి విస్తృతంగా వస్తుంది,ఆకు వేపుగా పెరుగుతుంది ఈ విధంగా ఉత్పత్తి అయిన ఆకును సకాలంలో సేకరించుటకు ప్రభుత్వం పూనుకుంటే ప్రజలకు చేతినిండా పని లబిస్తుంది ఆదాయం వస్తుంది కానీ ప్రజా ప్రభుత్వాలుగా చెప్పుకునే రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కృషి చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వానికి ఈ పని చేయటం భారమైనది కాదు ఈ పనులు చేపట్టడం ద్వారా ఏజెన్సీలో లక్షలాదిమందికి ఉపాధి లభించడమే కాకుండా బయట ప్రాంతాల్లో ఉన్న బీడీ వర్కర్స్ ఏడు లక్షల మందికి ఉపాధి కలుగుతుందని అన్నారు.తునికాకు పై వచ్చే లాభాలను ఆకు సేకరణ కార్మికులకు బోనస్ గా చెల్లిస్తామని గత ప్రభుత్వం ఉమ్మడి రాష్ట్రంలో ప్రకటించింది కానీ అమలు మాత్రం సరిగ్గా జరగటం లేదు బాగా నిర్లక్ష్యంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఇదుకు అనేక కొర్రీలు పెడుతున్నాయని విమర్శించారు.ఇవి ఆచరణకు సాధ్యం కానిది కూడా కాదు బోనస్ లు ఇస్తామని నిర్ణయించి బోనస్ ను సంవత్సరాల తరబడి ఆకు సేకరణ కార్మికులకు నాలుగు సంవత్సరాలుగా 18 కోట్ల రూపాయలు ఇవ్వకుండా తెలంగాణ ప్రభుత్వం అన్యాయం చేసిందని మండిపడ్డారు.వాస్తవానికి తునికాకు సేకరణ గతం కంటే చాలా కష్టమైన పనిగా మారింది పలు కారణాలతో ఆకు సరిగా లభించడం లేదు కొన్ని సమయాల్లో జంతు దాడులు,వడదెబ్బకు గురై చనిపోతున్నారు ఇలాంటివారి యెడల ప్రభుత్వం శ్రద్ధ పెట్టి రక్షణ చర్యలు చేపట్టాలని,బీమా సౌకర్యం కల్పించాలని,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో 14 జిల్లాలలో 196 తునికాకు యూనిట్లు ఉన్నాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 29 యూనిట్లు నడపాలని ప్రభుత్వం నిర్ణయించింది కానీ తునికాకు సీజన్ సక్రమంగా నడుపుటకు వేగవంతంగా చర్యలు చేపట్టడంలో కార్మికులకు ఆసక్తి కలిగించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ములకలపల్లి,అన్నపురెడ్డిపల్లి సంయుక్త మండలాల కార్యదర్శి కోర్సా రామకృష్ణ, మండల నాయకులు నకిరికంటి నాగేశ్వరరావు ఎర్ర గొర్ల రామారావు, రాయబారపు వెంకటేశ్వర్లు, కీసరి బాబురావు గోపాలరావు వేలకం కన్నయ్య, కనితి వెంకటేశ్వర్లు సున్నం రాజులు సున్నం వీరస్వామి,సాయం ముత్తయ్య కోంద్రుం శ్రీను యుకె నారాయణ కనితి నగేష్ వీరస్వామి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీ ఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించిన మెట్టు కుమార్ యాదవ్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరువు ఏప్రిల్ 15,



బి.ఆర్.ఎస్ అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో 27వ తేదీన వరంగల్ లో జరగనున్న భారీ బహిరంగ సభ నిమిత్తం ఏర్పాటు చేసిన బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నేతల,కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న పటాన్చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, కో ఆర్డినేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, గడిల శ్రీకాంత్ గౌడ్, ఇతర బి.ఆర్.ఎస్ నాయకులు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనను ఖండిస్తూ మాజీ ముఖ్య మంత్రి వర్యులు, బి.ఆర్.ఎస్ పార్టీ అధినేత శ్రీ కేసీఆర్ గారి పిలుపు మేరకు ఈనెల 27వ తేదీ ఆదివారం రోజు వరంగల్ లో జరగనున్న బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభ కొరకు ఈరోజు పటాన్చెరు పట్టణ పరిధి, మరియు మండల పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం ఈరోజు పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ముత్తంగి గ్రామంలో గల పి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా సమావేశానికి తరలి వెళ్లడం జరిగింది.ఈ సమావేశంలో 27వ తేదీన వరంగల్ లో జరగబోయే 27వ ఆర్ఎస్ పార్టీ శ్రేణుల భారీ బహిరంగ సభ కార్యక్రమం కొరకు దిశానిర్దేశం చేయడం జరిగింది. పార్టీ శ్రేణులు తప్పకుండా ఈ బహిరంగ సభలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పటాన్చెరువు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి , పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ జడ్పిటిసి గడిల శ్రీకాంత్ గౌడ్ , బాల్ రెడ్డి , తొంట అంజయ్య యాదవ్ , శ్రీధర్ చారి , మిరాజ్ ఖాన్ , ఐలాపూర్ మాణిక్ యాదవ్ , సత్యనారాయణ, కొండల్ , టెలికం చందు , శ్రీ వేద శ్రీను ,శ్యామ్ , జయశ్రీ , పద్మ , అజ్మీర్ బేగం ,మాజీ జెడ్పిటిసిలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, బి.ఆర్.ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ ను జయప్రదం చేయాలి

నామాల సత్యనారాయణ.ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

స్వచ్ఛందంగా తరలి రావాలి..మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ. బిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సీనియర్ నాయకులకు మండల పార్టీ ఆధ్వర్యంలో సన్మానం.పార్టీ బహిరంగ సభ ను జయప్రదం చేయాలని గురి జాల,జి.జి.ఆర్ పల్లి మరియు చిన్న గురిజాల గ్రామాలలో సమావేశాలు నిర్వహించారు.ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ గారు మాట్లాడుతూ కార్యకర్తల కృషి వల్ల మన పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని గౌరవ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వములో సాధించుకున్నాం.అదేవిదంగా రెండు పర్యాయాలు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్ళం అనీ వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అన్నీ రంగాల్లో విఫలం అయింది అని మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. పార్టీ ఆవిర్భవించి 25 ఏళు పూర్తి చేసుకున్న సందర్భంగా సీనియర్ నాయకులు బండారి మల్లయ్య,గజ్జీ వెంకటేశ్వర్లు,కటకం కుమారస్వామి,మర్ద నరసింహరములు లను మండల నాయకులు ఘనంగా సన్మానంచారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహారములు,క్లస్టర్ ఇన్చార్జి లు మోతే పద్మా నాభ రెడ్డి,కొమల్ల గోపాల్ రెడ్డి,మంచిక నర్సయ్య,మోటురి రవి,కోడారి రవి,తల్లపెల్లి రాం ప్రసాద్,కడారి కుమారస్వామి,గురిజాల గ్రామ పార్టీ అధ్యక్షుడు చిన్నపెల్లి నర్శింగం,జి.జి.ఆర్ పల్లి గ్రామ పార్టీ కార్యదర్శి పురాణి రవీందర్,మాజీ ఎంపీటీసీలు బండారి శ్రీలత – రమేష్,గడ్డం కొమురయ్య,మాజీ సర్పంచ్ లు తుత్తురు కోమల – రమేష్,గడ్డం సుజాత – రాజు,మండల పార్టీ ఉపధ్యక్షుడు అల్లి రవి,పోతు శంకర్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పత్రీ కుమారస్వామి,మాజీ ఉప సర్పంచ్ లు కంకణాల రాజు,మంచిక హరీష్,%ూాజూ% డైరెక్టర్లు నామాల సోమయ్య,ఎడ్ల రవీందర్,మాజీ వార్డు సభ్యులు ముదురు రమేష్,పత్రీ రజినీ – అశోక్,కోక్కు రాంరాజు,మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షుడు బండారి చిన్న వెంకటేశ్వర్లు,గౌడ సంఘం అధ్యక్షుడు మాంచిక దేవేందర్,సహాయ కార్యదర్శి గొడిశాల అశోక్,కురుమ సంఘం అధ్యక్షుడు ద్యాక శ్రీనివాస్,ఉప అధ్యక్షుడు అరె సుధాకర్,బిరన్న ఆలయ కమిటీ మాజీ అధ్యక్షుడు ద్యాక రవి,మాల సంఘం అధ్యక్షుడు జకమల్ల సాంబయ్య,మాజీ %ూవీజ% చైర్మన్ కొమ్మ రవి,మాజి గ్రామ పార్టీ అధ్యక్షుడు దుడేల ప్రకాష్,గుంటూర్ పల్లి గ్రామ ఇన్చార్జి సంగెం శ్రీకాంత్,మార్ద నవీన్,ముచింపుల చిన్న రవి,సార కొమ్మలు,దూడేల ప్రవీణ్,పోషాల భిక్షపతి,యశోద నర్శింగం,గట్టు సంపత్,బండారి గోపి,బండారి మధుకర్,అరేపెల్లి రాజు,కునమల్ల సంపత్,కునమల్ల కిరణ్,పెద్దరపు వీరాస్వామి,పత్రీ రాజు,పత్రీ పవన్ కళ్యాణ్,చిన్నపెల్లి రాజు తదితరులు ఉన్నారు.



# గురు శిష్యుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంపీపల్ పహాడ్ గ్రామం లో,తిరునగరి కృష్ణమూర్తి పంతులు దగ్గర 20. సంవత్సరంలో తమ బాల్యం లో వారి దగ్గర శిష్యరికం చేసి చదువుకున్న వారి శిష్యులు నాలుగైదు బాచ్ లు కలిసి వారిని స్మరించుకుంటూ కృష్ణమూర్తి కుటుంబ సభ్యులతో మంగళవారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో పంతులు కుటుంబ సభ్యులను ముఖ్యంగా వారి పెద్ద కుమారుడు తిరునగరి వెంకటేశ్వర్లు దంపతులను చిన్న కోడలు తిరునగరి నీరజ మేడమ్ ని పెద్ద కూతురు శ్రీమతి ప్రభావతి దంపతులను చిన్న కూతురు మంగమ్మ ని మరియు ఇతర కుటుంబ సభ్యులను ఘనంగా అందరినీ ఆహ్వానించి ఈ కార్యక్రమం ను ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మునుకుంట్ల వెంకటేశం గౌడ్ దోసపాటి అశోక్ గౌడ్.నల్లెంకి శంకర్ టీచర్,చెరుకు రంగయ్య గౌడ్ డి శ్రీనుగౌడ్ బకనగారి జంగయ్య గౌడ .పకీర్ అంజిరెడ్డి భీముడు యాదిరెడ్డి కొంతం బుచ్చిరెడ్డి మరియు పంతులు శిష్యులు ఎంతో మంది పాల్గొనడం జరిగింది.





# వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మండల కేంద్రంలోని జై కేసారం గ్రామంలో నా బార్డ్ వారి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య. వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి వీరితో పాటు సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త పబ్బు రాజు గౌడ్,మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్,మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మరియు మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, మోగదాల రమేష్ గౌడ్, గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ కోర్పూరి సైదులు, డిల్లీ శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మందుల శ్రీశైలం,మాదగోని శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అంబేద్కర్ జయంతి వేడుకలను కోంరెడ్డిపల్లి గ్రామంలోఘనంగానిర్వహించారు

గండీడ్ ఏప్రిల్ 14 ప్రజా గొంతుక న్యూస్





మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని కొంరెడ్డిపల్లి గ్రామంలోడాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ సర్వీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో. తెలంగాణ సర్వీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహిళా కార్యదర్శి బి జ్యోతి, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాము, గ్రామపంచాయతీ సర్వీస్ వర్కర్స్ మరియు ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సహకారంతో దొడ్డి కొమరయ్య చిత్ర నిర్మాణం అభినందనీయం

– పేటలో సాయుధ పోరాట వీరులను యాది చేసుకున్న చిత్ర యూనిట్
మొట్టమొదటిసారిగా ప్రజల సహకారంతో నిర్మిస్తున్న దొడ్డి కొమరయ్య చిత్రం
దర్శకుడు సేనాపతి ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 15)సూర్యాపేట:

తెలంగాణ సాయుధ పోరాటమే ఇతివృత్తంగా దొడ్డి కొమరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని చిత్ర నిర్మాణం చేయడం అభినందనీయమని ప్రముఖ వైద్యులు, అఉంద్రుగొండ దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ వూర రామ్మూర్తియాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు అన్నారు. దొడ్డి కొమరయ్య జీవిత చరిత్ర చిత్ర నిర్మాణంలో భాగంగా మంగళవారం చిత్ర యూనిట్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి భీంరెడ్డి నర్సింహ్మారెడ్డి విగ్రహం వద్ద చిత్ర పోస్టర్ను ఆవిష్కరించి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాట రథసారధి భీంరెడ్డి నర్సింహ్మారెడ్డి అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులను గుర్తు చేస్తూ దొడ్డి కొమరయ్యపై చిత్ర నిర్మాణం చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. దొడ్డి కొమరయ్య మరణం చాకలి ఐలమ్మ పొలంతో ముడిపడి ఉందని ఆమె ధాన్యం రాశులకు యాదగిరిరావు, క్రిష్ణమూర్తి దళాలు కాపాలా కాసాయని గుర్తు చేశారు. చాకలి ఐలమ్మ ధాన్యంకు కాపాలా కాసే క్రమంలో తుపాకీ కాల్పులకు దొడ్డి కొమరయ్య అక్కడికక్కడే ప్రాణాలు వదిలిన ఆనాటి ఘట్టాలను తెరకెక్కించడం అభినందనీయమన్నారు. దొడ్డి కొమరయ్య చిత్రాన్ని ప్రజలంతా ఆదరించాలని కోరారు. సినిమా డైరెక్టర్ సేనాపతి మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారిగా ఈ చిత్రాన్ని ప్రజల నిర్మిస్తున్నారని,తెలంగాణలోని 243 కులాలను ఏకం చేస్తూ ప్రతి జిల్లాకు 26 మంది చొప్పున 10 వేల రూపాయలు వసూలు చేస్తూ కోటి రూపాయల బడ్జెట్ తో ఈ చిత్ర నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజా సంఘాల నాయకులు బొమ్మిడి లక్ష్మినారాయణ, చల్లమల్ల నర్సింహ్మా, భూపతి నారాయణ, మల్లు నాగార్జున రెడ్డి, కొత్తపల్లి శివకుమార్, ముల్కలపల్లి రాములు, తప్పెట్ల శ్రీరాములు, జె.నరసింహరావు, వజ్జె వీరయ్య, కోడి సైదులు, కోడి లింగయ్య, బయ్య మల్లికార్జున్, మన్నె యాదగిరి, తదితరులు ఉన్నారు.




# మున్సిపల్ కమిషనర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

ప్రజా గొంతుక న్యూస్( జమ్మికుంట ప్రతినిధి) రాజు యాదవ్

జమ్మికుంట మున్సిపాలిటీ కమిషనర్ ఆయాజ్ నిన్న అంబేద్కర్ జయంతి వేడుకలను తూతూ మంత్రంగా నిర్వహించి, అరగంటలో ముగించడం, అక్కడికి బిజెపి పార్టీ నాయకులు రాగానే ప్రోగ్రాం ముగిసింది అని మున్సిపల్ కమిషనర్ వెళ్తుంటే, బిజెపి నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, బిజెపి పట్టణ మాజీ అధ్యక్షులు జీడి మల్లేష్, ఆకుల రాజేందర్ ప్రశ్నించగా కమిషనర్ ఆయాజ్ మీరు మమ్మల్ని రిక్వెస్ట్ చేసుకోవాలి బై, ఏ ఉకో అంటూ అవమానపరిచే విధంగా మాట్లాడటాన్ని మేము అవమానకరంగా భావిస్తున్నాము అని మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, జీడి మల్లేష్ అన్నారు, దళిత నాయకులు అంటే మీకు ఎందుకు ఇంత చిన్నచూపు అని, ఇప్పటికైనా మీరు మాట్లాడినా మాటలు రెండు రోజుల్లో వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనియెడల కరీంనగర్ కలెక్టర్ కి, జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ కి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు, ఆయన అధికార పార్టీకి ఒక విధంగా ఇతర పార్టీలను మరోరకంగా చూడటం మానుకోవాలని, మున్సిపల్ ఆఫీస్ లో మొన్న మీరు రెండు మేకలు కోసి విందు ఏర్పాటు చేయడం ఏంటని, ఆ నిధులు ఎక్కడినుంచి ఖర్చు పెట్టారో చెప్పాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, పల్లపు రవి, కైలాసకొటి గణేష్, మోతే స్వామి, ఇటుకాల స్వరూప, బల్సుకూరి రాజేష్, రాచపల్లి ప్రశాంత్, కొమ్ము అశోక్, శ్రీవర్తి ప్రవీణ్, ముకుందా సుధాకర్, కురిమిండ్ల అశోక్, కొండపర్తి ప్రవీణ్, పొనగంటి రవి, కనుమల్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

# సోషల్ మీడియా సైనికులే కాంగ్రెస్ పార్టీకి బలం

– చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి పార్లమెంట్ సభ్యు లు
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి రావడానికి ముఖ్య కారకులు సోషల్ మీడియా సైనికులే అని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు, మంగళవారం నాడు పెద్ద అంబర్ పేటలోని తన క్యాంప్ కార్యాలయంలో భువనగిరి పార్లమెంట్ సోషల్ మీడియా సైనికులతో సమీక్షా సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా వారికి పలు సూచనలు, పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన చర్యలపై వారికి దిశా నిర్దేశం చేశారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి చిత్తశుద్ధితో పనిచేస్తూ ప్రజాపాలన అందిస్తుందనీ సన్న బియ్యం,ఉచిత విద్యుత్తు,500 కు గ్యాస్ సిలిండర్,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,యువకులకు స్వయం ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం ఇలా పలు రకాల పథకాలను ప్రవేశపెట్టి ప్రజల కోసం పనిచేస్తుందనీ వీటన్నిటి గురించి ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చెయ్యాలని సూచించారు, ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా పార్టీ నాయకత్వాన్ని బలపరచాలని అన్నారు, కాంగ్రెస్ పార్టీ సముద్రం లాంటిదని,పనిచేసిన వారికి ఖచ్చితంగా సరైన సమయంలో సరైన పదవులు, సముచితమైన గౌరవం ఇస్తుందని తెలిపారు,రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా కంకణబద్దులు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలు నియోజకవర్గాల నుండి సోషల్ మీడియా కోఆర్డినేటర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట పట్టణంలోని ఫ్లైఓవర్ పైడీసీఎం వ్యాన్ ఢీకొని వ్యక్తి మృతి చెందాడు.

ప్రజా గొంతుక న్యూస్( జమ్మికుంట ప్రతినిధి) రాజు యాదవ్

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని దుర్గా కాలనీకి చెందిన పురం శెట్టి తిరుపతి(40) అనే వ్యక్తి ని డీసీఎం వ్యాన్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట పట్టణంలోని ఫ్లైఓవర్ మీదుగా టీఎస్ 25 టి2940 అనే నెంబర్ గల డీసీఎం వ్యాన్ లోడుతో ఫ్లైఓవర్ ఎక్కుతుండగా ఆ పక్క నుండే ఎలక్ట్రిక్ బైక్ పై వెళ్తున్న తిరుపతిని ప్రమాదవశాత్తు ఢీకొనడంతో టైర్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య సృజనతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రవి పేర్కొన్నారు.



# అగ్ని ప్రమాద బాధితులకు ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



దుమ్ముగూడెం మండల పరిధిలోని పర్ణశాల గ్రామపంచాయతీలోని పిరాయిగూడెం అగ్ని ప్రమాద బాధితులకు చర్ల మండల ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ కమిటీ 11000/- రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేసింది. ఈ సందర్భంగా ఏ టి ఏ రాష్ట్ర నాయకులు బెండ బోయిన సత్యనారాయణ మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన ఫిరాయిగూడెం గ్రామస్తులకు ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ తరపున ఆర్థిక సహాయంతో పాటుగా బియ్యం నిత్యవసర సరుకులు అందజేయడం జరిగిందని తెలుపుతూ అగ్నిప్రమాద బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని, ప్రభుత్వం తరఫున ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే, అధికారులు చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. అదేవిధంగా అగ్నిప్రమాద బాధితులకు సహాయ సహకారాలు అందించేందుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏటిఏ రాష్ట్ర కార్యదర్శి సవలం వీరాస్వామి, ఏటిఏ మండల అధ్యక్షులు శ్యామల రామారావు , ప్రధాన కార్యదర్శి తోకల లక్ష్మీపతి , ఏ ఎస్ పి డివిజన్ అధ్యక్షులు సొందే మల్లు దొర ఆదివాసి మహిళ నాయకురాలు దేశ ధనలక్ష్మి., మొడెం వరలక్ష్మి. పాయల సుగుణ. మండల గౌర అధ్యక్షులు సోయం శేషు , మెండి రాజకుమార్. కోర్స రాజబాబు. సోయం శ్యామ్ కుమార్ పరిష్క రాజు. పొడియం రామకృష్ణ తెల్పాల్గొన్నారు ఏ స్ పి డివిజన్ కార్యదర్శి కోరం మురళి, కారం నవీన్, వాగే వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్వి పాదయాత్రను జెండా ఊపి ప్రారంభించిన శివరాత్రి విద్యాసాగర్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



ఏప్రిల్ 27 వరంగల్ లో జరిగే %దీ=ూ% పార్టీ రజతోత్సవ భారీ బహిరంగ సభ విజయవంతం కావాలని యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో వేములవాడ లక్ష్మీనరసింహ ఆలయ నుండి యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వరకు చేపట్టిన పాదయాత్రకు నారాయణపురం మండలం గుడిమల్కాపురం గ్రామం నుండి బయలుదేరిన బిఆర్ఎస్వి పాదయాత్రను బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శివరాత్రి విద్యాసాగర్ మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ చైర్మన్ గడ్డం మురళీధర్ రెడ్డి, నాయకులు మన్నె చిత్రసేనారెడ్డి, సిద్ధ గొని శ్రీను, బోయ శ్రీరామ్, నలప రాజు రమేష్, మహేందర్, ఫర్హాన్, పగిలిన శ్రీకాంత్ పాల్గొన్నారు.

# తమ కుమారుడి వైద్య చికిత్సకి దాతల కోసం ఎదురు చూపు

ప్రజా గొంతుక,చౌడాపూర్:



మండల పరిధిలోని మక్తవెంకటాపూర్ తండా నివాసి అయినా కాట్రావత్ రాగ్య కుమారుడు కాట్రావత్ యోగేష్‌గత సంవత్సరం కిందట ప్రమాదవస్తు యాక్సిడెంట్ అవ్వడం వల్ల కాలు విరగడంతో లక్షల రూపాయలు ఖర్చు పెట్టిన ఫలితం లేక పోయింది,దాదాపు ఇంకా 5 లక్షల రూపాయల వరకు ఆసుపత్రికి ఖర్చులవుతుందని డాక్టర్లు తెలియపరుస్తున్నారు.యోగేష్ తల్లిదండ్రులు కూలిదారులు నిరుపేద స్థాయి ఉన్నారు.పొట్టకూటి కోసం హైదరాబాదులో కొన్ని రోజులు పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అంతలోనే తమ కుమారుడికి యాక్సిడెంట్ అవ్వడం కాలు విరగడంతో తమ కుమారుడిని చూసుకోవాలన్నా,పనిచేయడానికి ఎక్కడ వెళ్లాలన్నా ఎక్కడ పోలేని దుస్థితిలో ఉన్నారు.తమ కొడుకును బ్రతికించడానికి ఎంతో ప్రయత్నం చేస్తున్నారు.కావున తమకు తోచిన విధంగా సహాయం చేయడానికి ముందుకు రావాలని యోగేష్,తల్లిదండ్రులు వేడుకుంటూ విజ్ఞప్తి చేయడం జరిగింది.కాలు విరగడం వల్ల కాళ్లు నుజ్జు నుజ్జు అవడంతో మరోసారి ఆపరేషన్ చేయాలనీ డాక్టర్ల చెప్తున్నారు.కావున దాతల కోసం ఎదురుచూస్తున్నారు,దాతలు ఎవరైనా ముందుకు వచ్చి తమకు తోచినంత సహాయం చేయగలరని కోరడం జరిగింది.సంప్రదించాల్సిన నెంబర్: ✆918008242276 ✆919573016073



# పోడియం దినేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆర్థిక సహాయం అందించిన ఎస్సై కిన్నెర రాజశేఖర్ బృందం

ప్రజా గొంతుక ఏప్రిల్ 15 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

ములకలపల్లి మండల పోలీస్ శాఖ బృందం స్థానిక ఎస్సై కిన్నెర రాజశేఖర్ ఆధ్వర్యంలో ములకలపల్లి మండలం సీతారాంపురం పంచాయతీ ధర్మానగరం లోని పోడియం దినేష్ అనే వ్యక్తి బస్సు యాక్సిడెంట్ లో చనిపోగా వారి కుటుంబానికి వారి వంతు ఆర్థిక సహాయం 50 కేజీ లు బియ్యాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎండి అంజం,గుర్రం కృష్ణమూర్తి,కుంజ రవి,భూక్య పత్తిలాల్ మరియు ప్రసాద్ గ్రామస్తులు మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గిన్నిస్ బుక్ లో జిల్లా విద్యార్థిని ఫ్రైసీకి చోటు

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 15)నల్లగొండ




: జిల్లా కేంద్రంలో సెయింట్ ఆల్ఫాన్స్ హై స్కూల్లో 8వ తరగతి చదువుతున్న ముషంపల్లికి చెందిన ఆది మల్ల ఫ్రైసీ కి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కింది. 2024 డిసెంబర్ 1న మిస్టర్ అగస్టీన్ కు చెందిన హలేలు మ్యూజిక్ పాఠశాల ఆధ్వర్యంలో ఆన్లైన్ వేదికగా దేశవ్యాప్తంగా 1046 మంది విద్యార్థులతో గంట వ్యవధిలో కీబోర్డ్ వాయించి వీడియోను గిన్నిస్ బుక్ సంస్థకు అందజేసినందుకుగాను ఈ గౌరవం వరించింది. ఇందుకుగాను సోమవారం హైదరాబాదులో గిన్నిస్ బుక్ సంస్థ ప్రతినిధులు ఆనంద్ రాజేంద్రన్, అగస్టీన్ లు, తమ కూతురు ఫ్రైసీకి సర్టిఫికెట్ మరియు మెడల్ అందజేసినట్లు తల్లిదండ్రుల వెంకటేశం, సంధ్య, చెల్లి జెస్సికా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు



# గురుకులంలో సీట్లు సాధించిన శ్రీ చైతన్య భారతి విద్యార్థులను అభినందించినజువ్వాడికృష్ణారావు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల మండలం పైడి మడుగు గ్రామం లోని శ్రీ చైతన్య భారతి హై స్కూల్ లోని విద్యార్థులు గురుకులంలో సీట్లు సాధించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు సన్మానించారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి గురుకులం సీట్లు సాధించే విధంగా కృషి చేసినటువంటి కరస్పాండెంట్ మ్యాకల శ్రీనివాస్ ని జువాడి కృష్ణారావు అభినందించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ , పైడి మడుగు గ్రామ శాఖ అధ్యక్షులు మరిపెల్లి జనార్ధన్, కోరుట్ల నియోజక వర్గ మాజీ యూత్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, దుంపల అశోక్,మ్యాకల రాకేష్,ఆసి రెడ్డి రాజేశం,దొమ్మాటి తిరుపతి గౌడ్,దొమ్మాటి నరేందర్ గౌడ్,ఐలేని జగదీశ్వర్ రెడ్డి,నేమిళ్ల రామ్మోహన్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# భద్రాచలం టు చర్ల ప్రధాన రహదారి మరమ్మత్తులు చేయాలి

రోడ్డు సమస్య భద్రాచలం ఎమ్మెల్యే కి పట్టదా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:




భద్రాచలం నుండి చర్ల ప్రధాన రహదారిని మరమ్మతులు చేయాలని, రహదారి సమస్యలు స్థానిక ఎమ్మెల్యేకి కనబడట్లేదా అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. మంగళవారం దుమ్ముగూడెం మండలంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పర్యటించి దుమ్ముగూడెం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గంగోలు వద్ద భద్రాచలం చర్ల ప్రధాన రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భద్రాచలం నుండి చర్ల వెంకటాపురం మండలాల వరకు ఉన్న ప్రధాన రహదారుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని, భద్రాచలం నియోజవర్గ స్థానిక ఎమ్మెల్యేను డిమాండ్ చేశారు. అదేవిధంగా దుమ్ముగూడెం మండలంలో తూరుబాక గ్రామం లో ఉన్న ప్రధాన రహదారి దగ్గర ఉన్న వంతెన కూలిపోతున్న స్థానిక ఎమ్మెల్యే అదే విధంగా ప్రభుత్వ అధికారులు పట్టించుకోరా నెలలు గ దుస్తున్న ప్రతి రెండు మూడు రోజులకు ఒక్కరు రోడ్డు యాక్సిడెంట్లో మరణిస్తున్న చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు భవిష్యత్తులో రహదారుల సమస్య పరిష్కరించకపోతే సిపిఎం పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరిక చేస్తున్నాం అన్నారు, మొన్న జరిగిన బడ్జెట్ సమావేశాలలో ఈ రహధారులకు ఎన్ని నిధులు కేటాయించారు కూడా స్థానిక ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు, ఇసుక ర్యాంపులకు విచ్చలవిడిగా పర్మిషన్లు ఇవ్వడం రోడ్లు పాడైపోయినప్పుడు పట్టించుకోపోవడం ప్రజలు చాలా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం అసలు ఉన్నట్టా లేనట్టా అంటే ఎందుకు పట్టించుకోవట్లేదు అని నెలకు 5 నుండి 6 మంది రహధార్లు గుంతలు ఉండడం వల్లనే ప్రమాదం జరిగి చనిపోతున్నారని గుర్తు చేశారు, మంత్రులు కూడా జోక్యం చేసుకోవాలని గతంలో మంత్రి తుమ్మల నాగేశ్వరావు గారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆంధ్రకు పోయిన ప్రాంతం మాకు ఇస్తే మేము బాగు చేస్తామని అన్నారు మన తెలంగాణ ప్రాంతంలో ఉన్న మన రోడ్ల సమస్య పరిష్కారం కావడం లేదు వెంటనే పరిష్కారం చేసే విధంగా చర్యలు చేపట్టాలని సూచన చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలగాని బ్రహ్మాచారి మండల కార్యదర్శి కారం పుల్లయ్య జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ ,మర్మం చంద్రయ్య, కొర్స చిలకమ్మ,మండల కార్యదర్శి వర్గ సభ్యులు యలమంచి శ్రీను బాబు, బొల్లి సత్యనారాయణ,కాక కృష్ణ ,సోడె రాంబాబు,పూనెం శోభారాణి, గుడ్ల రామ్మోహన్ రెడ్డి, వర్సా చిన్నారావు, తెల్లం ధర్మయ్య, కల్లూరి దేవి, కొమరం చంటి, పాయం హరిబాబు, కనకారావు, పెనుబల్లి ప్రసాద్,ఉబ్బా చిన్నారావు, అహ్మద్ హుస్సేన్,కొర్స నాగరాజు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# నిత్యము ఇక్కడ ప్రమాదాలే

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 6/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



(రామవరం) జాతీయప్రధాన రహదారి వెంబడి ఉన్న రుద్రంపూర్ పార్క్ కూడలి వరద ఏరియా పోచమ్మ గుడి కూడలి ఫోరింక్ ఇంక్లైన్ లో ఉన్న కోల్డ్ టెస్టింగ్ ల్యాబ్ సమీపంలో ఉన్న కూడలి ప్రమాదాలకు నిలయంగా ఆ కూడళ్ళు మారుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి విజయవాడ నుండి భద్రాచలం వెళ్లేందుకు నేషనల్ హైవే కావడంతో ఆ రోడ్ల పైన నిబంధనల ప్రకారం స్పీడ్ బ్రేకర్స్ పెట్టే పరిస్థితి లేదు దానివల్ల అధిక స్పీడ్ తో వస్తున్న వాహనాలు ఈ కూడల వద్ద అంతర్గత రోడ్ల నుండి వస్తున్న వాహనాలకు రహదారి పైకి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న సమయాలలో ఈ ప్రమాదాలు జరుగుచున్నాయని స్థానికుల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి గత ఏడాది నుండి ఇప్పటివరకు ఈ మూడు కూడా సుమారు 10 నుండి 15 మంది మృత్యువాత పడ్డారని కానీ ఆ కూడా అలా వరద రోడ్డు రవాణా సంస్థ వారు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు ఇప్పటివరకు చేపట్టలేదని స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు విజయవాడ నుండి భద్రాచలం వరకు నిర్మించిన ప్రధాన రహదారిపై రామవరం నుండి రుద్రంపూర్ వరకు చీకటిగా అంధకారంగా ఉండటంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 14 నెంబర్ నుంచి రుద్రంపూర్ వరకు ఒక ప్రక్క ఎఫ్ఎం రేడియో స్టేషన్, పోలీస్ స్టేషన్, గవర్నమెంట్ పాలిటెక్నిక్ ,నూతనంగా నిర్మిస్తున్న ఏరియా వర్క్, షాప్ జిఎం ఆఫీస్, ఇవన్నీ ఉన్న అంధకారమే గుడ్డి దీపాలతో నెట్టుకొస్తున్నారు. కొన్నిచోట్ల అసలు ఏమి లేకపోవడం ప్రమాదాల కారణం అవుతున్నాయి. టూ ఇంక్లైన్ ,త్రీ ఇంక్లైన్ ,4 ఇంక్లైన్, ధన్బాద్, పంచాయతీ రుద్రంపూర్ ,పంచాయతీలో ఉన్న ప్రధాన రహదారులను పట్టించుకోరా? చీకట్లోనే మగ్గాల్సిందేనా? ఆక్సిడెంట్లతో ప్రాణాలు పోవాల్సిందేనా? అధికారులకు మున్సిపాలిటీ మీద ఉన్న ప్రేమ పంచాయతీల మీద లేదే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. కొన్ని సందర్భాల్లో చిన్నచిన్న గాయాలతో బయటపడుతున్న కొన్ని వేలల్లో ప్రాణాలు పోగొట్టుకోవాల్సిన పరిస్థితి ఉంది ఈ పరిస్థితులకు అడ్డుకట్ట వేసేవారు లేరా సింగరేణి ప్రాంతంలో ఉందని ఆ ప్రాంతాలను ప్రభుత్వ అధికారులు వదిలేస్తే ఇది నేషనల్ హైవే వాళ్ళే చేయాలని కొందరు అంటున్నారు. అసలు న్యాయం జరిగేది ఎక్కడ ఈ ప్రమాదం పరిస్థితిపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు రాత్రివేళ రహదారి చీకటిగా ఉండటంతో వాహన దారులకు, పాద చారులకు మార్గాన్ని సరిగా గుర్తించలేక ప్రమాదాలకు కారణం అవుతున్నాయి అధికారులు తక్షణమే స్పందించి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# మహనీయుని విగ్రహాల వద్ద మద్యం అమ్మకాలు నిషేధించాలి

నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి కి అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట




మహనీయుని విగ్రహాల వద్ద మద్యం అమ్మకాలు నిషేధించాలని డిమాండ్ చేస్తూ దళితరత్న కల్లెపెల్లి ప్రణయ్ దీపుమాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి కి అంబేద్కర్ యువజన సంఘం మేడపల్లి రాంపూర్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.గత15 సంవత్సరాల క్రితం మేడపల్లి గ్రామ కూడలిలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుచేయడం చేయడం జరిగింది కొద్ది రోజుల క్రితం మోటె నాగరాజు అనే వ్యక్తి మహనీయుని విగ్రహం దగ్గరలో చికెన్ సెంటర్ ఏర్పాటు చేసుకొని అక్రమంగా మద్యం అమ్మకాలు చేయడం జరుగుతుంది దీని వలన ఆ షాపులో మద్యం కొనుగోలు చేసిన వ్యక్తులు మహనీయుని గద్దెలపై కూర్చొని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు కావున అలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా ఉండడం కోసం తక్షణమే బెల్ట్ షాపును చికెన్ సెంటర్) సీజ్ చేయాలని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మామిడిపెల్లి సంపత్. మంద నరేష్ శతరసికుమార్ స్వామి పరికి రత్నం మంద రాజు మంద చింటు రాము మధు నాగరాజు తదితరులు పాల్గొన్నారు

ప్రజా గొంతుక
E-Paper.prajagonthukadigital.net
సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ డిజిటల్ పత్రిక
బుధవారం 16 ఏప్రిల్ 2025

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 15) సూర్యాపేట:




సూర్యాపేట జిల్లా నూతనకల్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు దాతలు పరీక్షా సామాగ్రి పంపిణీ చేయడం అభినందనీయమని ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వాంకుడోత్ వెంకన్న నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని జాల్ తండా, సోమ్లాతండా, బక్క హేమ్లా తండా, టీక్య తండా ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు దాత కట్టంగూర్ తాసిల్దార్ ప్రసాద్ నాయక్ ఆర్థిక సాయంతో తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘ్ ఆధ్వర్యంలో పరీక్ష ఫ్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన తండాల్లోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గిరిజన ఉద్యోగులు, నాయకులు చేయూతనందియ్యాలని కోరారు. రానున్న విద్యా సంవత్సరంలో తండాల్లోని పాఠశాలల విద్యార్థులకు నోటు పుస్తకాలు, బ్యాగులు, షూ, బెల్టులతో పాటు పాఠశాల అభివృద్ధిలో ప్రతి గిరిజన ప్రభుత్వ ఉద్యోగి భాగస్వామి కావాలని కోరారు. తన సొంత ఖర్చులతో జాల్ తండా పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించిన దాత తహసిల్దార్ దేశ్య నాయక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడ్ శంకర్ నాయక్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గుణగంటి శ్రీనివాస్, సామ ఇంద్రారెడ్డి, మన్నెం శ్రీదేవి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, అంగన్వాడి టీచర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌వాడితేచట్టపరంగా చర్యలు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



మున్సిపల్ ప్రత్యేక అధికారి బి. ఎస్ లత అదనపు కలెక్టర్ జగిత్యాల అదేశాల మేరకు మరియు మున్సిపల్ కమీషనర్ ఏ.మారుతి ప్రసాద్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని హెూటళ్లు, రెస్టా రెంట్లు, చికెన్ సెంటర్లు, ఆర్డర్ మెస్లలో పరిశు భ్రత, నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై పుర అధికారులు మంగళవారం రోజున తనిఖీ చేపట్టారు. తాజా ఆహారాన్ని మాత్రమే విని యోగదారులకు అందించాలని సూచించారు. నిలువ ఉంచిన ఆహారం మరియు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న రెస్టారెంట్ మరియు షాప్ లకి అకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ ను స్వాధీనం పరుచుకొని సుమారుగా 12000/- రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని తెలిపారు.దీనిని ఉదేశించి మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలి లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుంది అని ఆయన తెలపడం జరిగింది. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు లేనిచో ఎస్.డబ్ల్యు.ఎం-2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడుననీ తెలిపారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్, జగదీష్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, మున్సిపల్ సిబ్బంది మరియు జవాన్లు పాల్గొన్నారు.

# అకాలరోడ్డుమరణంచెందిన మిత్రునికుటుంబానికి...

ఆర్థికసహాయంఅందించిన చిన్ననాటి మిత్రులు.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

జోగులాంబగద్వాలజిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంబీచుపల్లిగ్రామానికి చెందిన రాజశేఖర్ గౌడ్ జనవరి 08.2025 న రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. వారి యొక్క మిత్రులుమాట్లాడుతూరాజశేఖర్‌శాశ్వతంగాదూరంఅయినకూడామామదీలోఎప్పుడుపదిలంగా ఉంటాడని భావిస్తూ, వారికి న(4)రోజులక్రితంపుత్రోత్సాహంకూడాకలిగింది. ఈఆనందవేళాసమయంలోవారిద్దరికుమారులకు2009పదవతరగతి రంగపూర్,బ్యాచ్,తరపునమిత్రుడురాజశేఖర్ గౌడ్,సతీమణికిరూ80,000 లు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. వారి కుటుంబానికమనోధైర్యం ఇస్తూ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వారి మిత్రబృందంపాల్గొనడం జరిగింది.




# అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టిక ఆహారం

ప్రజా గొంతుక,చౌడాపూర్:



మంగళవారం రోజున చౌడాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రంలో బాలంతలకు మరియు గర్భిణీ స్త్రీలకు మంచి ఆకుకూరలు,కూరగాయలు మరియు పండ్లు తినాలని ఇచ్చే బాలామృతం మరియు గుడ్లు పాలు గర్భిణీ స్త్రీలు వాడాలని మండల తహసీల్దార్ ప్రభులు,ఎంపీడీవో సోమలింగం,మండల ఇంచార్జ్ ఎంపీఓ రాజిరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టిక ఆహారాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అందజేస్తుందని అర్హులైన ప్రతి మహిళలు చంటి పిల్లల తల్లులు అంగన్వాడి సేవలను వినియోగించుకొని ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందాలని అన్నారు



# దైవభక్తి చాటుకున్న జంగిటివిద్యనాథ్...

గుడి నిర్మాణానికి 50 వేల రూపాయలు విరాళం అందించిన జంగిటివిద్యనాథ్....

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంగిటి విద్యనాథ్‌మరోసారి దైవభక్తినిచాటుకున్నారు.గత కొన్ని సంవత్సరాలుగా బచ్చన్నపేట మండలంలో ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ , నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న జంగిటివిద్యనాథ్.పడమటికేశవపూర్ గ్రామంలో గౌడ కులస్తులు నిర్మిస్తున్న ఎల్లమ్మ గుడికి 50 వేల రూపాయలు విరాళంఅందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గిద్దల రమేష్ ,చల్ల సంతోష్ రెడ్డి. నరసింహ యాదవ్. అయిలయ్య గౌడ్ .మల్లయ్య గౌడ్. సత్తయ్య గౌడ్. ప్రసాద్ గౌడ్. రమేష్ గౌడ్ హరి గౌడ్. గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జహంగీర్ పీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 15 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ సీనియర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్ తో కలిసి కుటుంబ సమేతంగా జహంగీర్ పీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు రాగం జాగృతి అనిరుధ్ యాదవ్ చద్దర్ సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తన డివిజన్ నియోజకవర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఆనందంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ అర్బన్ బయోడైవర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు



శేరిలింగంపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 15 (ప్రజాగొంతుక) : జీహెచ్ఎంసీ అర్బన్ బయోడైవర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు. ఓ బాధితుడు ఫిర్యాదు మేరకు మంగళవారం మధ్యాహ్నం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. జోన్ కార్యాలయంలోని అర్బన్ బయోడైవర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ విప్పర్ల శ్రీనివాస్ ఫిర్యాదు దారుడి నుంచి రూ.2,20,000 లంచం డిమాండ్ చేయగా.. రూ.70,000 తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కాడు.చాంద్రాయణ గుట్ట సర్కిల్ పనికి సంబంధించి ఓ కాంట్రాక్టర్ వద్ద లంచం డిమాండ్ చేశాడు.

# నిత్యము ఇక్కడ ప్రమాదాలే

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 6/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (రామవరం)



జాతీయప్రధాన రహదారి వెంబడి ఉన్న రుద్రంపూర్ పార్క్ కూడలి వరద ఏరియా పోచమ్మ గుడి కూడలి ఫోరింక్ ఇంక్లైన్ లో ఉన్న కోల్డ్ టెస్టింగ్ ల్యాబ్ సమీపంలో ఉన్న కూడలి ప్రమాదాలకు నిలయంగా ఆ కూడళ్ళు మారుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి విజయవాడ నుండి భద్రాచలం వెళ్లేందుకు నేషనల్ హైవే కావడంతో ఆ రోడ్ల పైన నిబంధనల ప్రకారం స్పీడ్ బ్రేకర్స్ పెట్టే పరిస్థితి లేదు దానివల్ల అధిక స్పీడ్ తో వస్తున్న వాహనాలు ఈ కూడల వద్ద అంతర్గత రోడ్ల నుండి వస్తున్న వాహనాలకు రహదారి పైకి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న సమయాలలో ఈ ప్రమాదాలు జరుగుచున్నాయని స్థానికుల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి గత ఏడాది నుండి ఇప్పటివరకు ఈ మూడు కూడా సుమారు 10 నుండి 15 మంది మృత్యువాత పడ్డారని కానీ ఆ కూడా అలా వరద రోడ్డు రవాణా సంస్థ వారు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు ఇప్పటివరకు చేపట్టలేదని స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు విజయవాడ నుండి భద్రాచలం వరకు నిర్మించిన ప్రధాన రహదారిపై రామవరం నుండి రుద్రంపూర్ వరకు చీకటిగా అంధకారంగా ఉండటంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 14 నెంబర్ నుంచి రుద్రంపూర్ వరకు ఒక ప్రక్క ఎఫ్ఎం రేడియో స్టేషన్, పోలీస్ స్టేషన్, గవర్నమెంట్ పాలిటెక్నిక్ ,నూతనంగా నిర్మిస్తున్న ఏరియా వర్క్, షాప్ జిఎం ఆఫీస్, ఇవన్నీ ఉన్న అంధకారమే గుడ్డి దీపాలతో నెట్టుకొస్తున్నారు. కొన్నిచోట్ల అసలు ఏమి లేకపోవడం ప్రమాదాల కారణం అవుతున్నాయి. టూ ఇంక్లైన్ ,త్రీ ఇంక్లైన్ ,4 ఇంక్లైన్, ధన్బాద్, పంచాయతీ రుద్రంపూర్ ,పంచాయతీలో ఉన్న ప్రధాన రహదారులను పట్టించుకోరా? చీకట్లోనే మగ్గాల్సిందేనా? ఆక్సిడెంట్లతో ప్రాణాలు పోవాల్సిందేనా? అధికారులకు మున్సిపాలిటీ మీద ఉన్న ప్రేమ పంచాయతీల మీద లేదే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. కొన్ని సందర్భాల్లో చిన్నచిన్న గాయాలతో బయటపడుతున్న కొన్ని వేలల్లో ప్రాణాలు పోగొట్టుకోవాల్సిన పరిస్థితి ఉంది అసలు న్యాయం జరిగేది ఎక్కడ ఈ ప్రమాదం పరిస్థితిపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు రాత్రివేళ రహదారి చీకటిగా ఉండటంతో వాహన దారులకు, పాద చారులకు మార్గాన్ని సరిగా గుర్తించలేక ప్రమాదాలకు కారణం అవుతున్నాయి అధికారులు తక్షణమే స్పందించి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు



# కాంగ్రెస్ పార్టీ నినాదం “జై భీమ్”

## బిజెపి కుట్రపూరిత రాజకీయాన్ని తిప్పికొడదాం....

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి సారథ్యంలో దబ్బకుంటపల్లి , కొన్నే నాగిరెడ్డిపల్లి గ్రామలలో జై బాపు జై భీమ్, జై సంవిధాన్ , రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమం నీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న, మండల ఇంచార్జ్ ఆగం రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, మండల సీనియర్ నాయకులు జంగిటివిద్యనాథ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గ్రామాలలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మన బాధ్యత అన్నారు, కేంద్ర ప్రభుత్వం బిజెపి రాజ్యాంగంపై చేస్తున్న కుట్రలను తిప్పుకొడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో రాజ్యాంగాన్ని కాపాడాలని ప్రతిజ్ఞలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నింటి కావ్య రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, కొన్నే గ్రామ ప్రెసిడెంట్ గుత్తి సిద్ధిరాములు, దబ్బకుంటపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు ఇజ్జగిరి రాములు, మాసాపేట రవీందర్ రెడ్డి, వంచ వెంకటరెడ్డి, ఆముదాల మల్లారెడ్డి, శ్రీధర్ నల్ల మహేందర్, సిరి పార్టీ రామదాసు, కొన్నే గ్రామ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కొంక కనకరాజు ,చెవిటి ఆనందం ,కందుకూరి కనకరాజు, పిట్టల ఇస్తారి ,పిట్టల బాలరాజు ,వడ్ల నరసయ్య, పిట్టల బిక్షపతి, యాట మహేందర్ ,బద్రి పసుల రాములు, యాట మహేందర్ ,చెవుల రాజేష్ ,చంద్రం గౌడ్ పీరి చంద్రయ్య ,సిద్ధి రాములు, సత్యనారాయణ ,సంపత్ ఉప్పరి సత్తయ్య, దబ్బకుంటపల్లి గ్రామంలో రాపాక కనకయ్య ,వెంకటేశ్వర్ రెడ్డి, అనుప నరేష్ ,దాసరి సంతోష్ పలు గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



